

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
13-2-76
60 పైసలు



*సానిక పన్నులను అనుసరించి గరిష్ఠ ధర

CMVS-160-234 T

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం • 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938–1972]

శుక్రవారం 13–2–'76

రాక్షసనామ సం మాఘ శు త్రయోదశి

సంపుటము 69 సంచిక. 23

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా – రు 33–80

ఆరుమాసాల చందా – రు 16–90

విడి ప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

వంట పేరు

16.1 76 తేదీ వారపత్రికలో కె వి మణి గారు వ్రాసిన ''అవలక్కి' వంటకం పేరు సరి కాదు అవలక్కి అంటే కన్నడంలో అటుకులుఅని అర్థం. వారు వ్రాసిన వంటకాన్ని 'మడోళు (మరమరాలు) ఉగ్గరణి' క్లుప్తంగా ''ఉగ్గాణి'' అంటారు. అటుకులతో వంటకాలు వేరే ఉన్నాయి

(శ్రీమతి ఎ సవిత, (పొన్నూరు)

* * *

సంక్రాంతి సంచికలో ''వంటలు''శీర్షికలో ప్రచురించిన కె ఎస్ మణిగారి వంటకం పేరు కన్నడంలో ''వగ్గణ్ణి'' తెలుగులో ''బొరుగుల తిరుగబాతు''కాని మీరు ప్రచురించినట్లు'' అవలక్కి''కాదు

మరమరాలకు బదులు అటుకులు వాడితే దానిని తెలుగులో ''అటుకుల తిరుగబాతు'' అని, కన్నడంలో ''గొజ్జవలక్కి''అంటారు

కె. బాబుప్రసాద్, (హైదరాబాద్)

కథలు

''పల్లవిలేని పాట'' యీ కథలో గు హీరోఅంత సున్నిత హృదయులకు జీవితం కొద్దిగా కష్టమెమో అన్పించింది ''ముగింపు ఇంతే'' కథ చదివినప్పుడు హెచ్చు తగ్గులుతొలిగే రోజు ఎప్పుడొస్తుందో ఏమో అన్న పంక్తి (పాటలోనిది) గర్తుకు వచ్చింది. నమ్మూనమ్మకపో బాగుంది కథలు బాగున్నాయి ''మనుగడలో మలుపులు'' సీరియల్ బావుంది సినిమారంగం యింటరెస్టింగ్‌గా వుంది కథలలో ఇంకొక్కటి ఎక్కువ వేయుమని మా మనవి ఇంటింటి చిట్కాలు బాగున్నాయి.

ఎం బాలగంగాధరరావు, (భట్టిప్రోలు.)

* * *

9 1 76 పత్రికలో ప్రచురితమైన ''తెలిసిన విలువలు'' కథా రచయిత్రి శ్యామల గారు అపర్ణ మనసులో చెలరేగిన అల్లకల్లోలం (ధర్మవరంపట్టు చీరలు చూసినప్పుడు) అతి నేర్పుగా యుక్తురే లిసినట్లుగా వర్ణించారు

స రా వర్ధమాని, వాస్కోడ గామా (గోవా)

* * *

ది 2 1 76 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'ఆ కాలపు మనిషి' బలివాడ కాంతారావు గారి కథ చదివేక 'సీతారామారావు' లాంటి ఆఫీసర్లపై కోపం వస్తోంది.

ఎప్పటికప్పుడు చక్కని సినిమా న్యూస్ అందించే మా అభిమాన విలేఖరి శ్రీనివాస్‌గారి ఫోటో పత్రికలో (త్వరలో) వేస్తారని ఆశిస్తున్నాను

వి బాచిరామం, (విశాఖపట్నం.)

[9–1–'76సంచిక చూడండి –సం.]

9 1 76వ పత్రికలో వెలువడిన ప్రోగ్రస్, తెలిసిన విలువలు ఈ రెండు కథలూ బాగున్నాయి. ప్రోగ్రస్ కథలో గ ఎలాంటివారు నేడు చదువుకొనే యువకుల్లో చాలవరకు కనిపిస్తారు.

భీమన్‌పల్లి మచ్చేందర్ (బొంబాయి)

పేరులేని ఉత్తరమా ?

23 1 76 సంచికలో 46వ పేజీలో పడ్డ ఉత్తరం ''నమ్మూ నమ్మకపో'' శీర్షిక క్రింద రాసిన వారి పేరు వేయలేదు ఇది పొరపాటనుకుంటాము గమనించ కోరుతాము.

పి వినూత్న, మిత్ర బృందం (విజయవాడ)

[ఆ వుత్తరం వ్రాసినవారు వీరపనేని నిరంజన్‌బాబు, నిడదవోలు. — సం]

అట్టమీద బొమ్మ

'పద్మప్రియ' ముఖచిత్రం చూడముచ్చటగా వేసినందుకు మీకు నాయొక్కకృతజ్ఞతలు 'చీమలు పెట్టిన పుట్టలు' కథ చాలా బాగుంది కార్టూనిస్టుతో ఇంటర్వ్యూ కడుపుబ్బ నవ్వించింది

ఎ సురేందర్‌రావు, ఎ రాజేందర్‌రావు, (జగిత్యాల)

* * *

23 1 76 పత్రికలో శోభారాణిగారి కార్టూనిస్టులో పరిచయం''అన్న వ్యాసం చాలా బాగుందీ

సి హెచ్ కృష్ణకుమార్, (భద్రాచలం)



హీమాన్ శోభన్

సినిమా విశేషాలలో శ్రీనివాస్‌గారు శోభన్ బాబుని హీ మాన్‌గా పేర్కొంటున్నారు అసలు హీమాన్ అంటే ఏమిటి? మాకు ఎంత తల బద్దలు కొట్టుకున్నా అర్థంకావటల్లేదు దయ చేసి దాని అర్థం తెలుపండి.

రమణి, విశాల, (వాల్తేరు)

సామాన్యుని సణుగుడు

ఈ నాటి మన విద్యా విధానములోని అవకతవకను కుండ బద్దలు కొట్టినట్లు "సామానుని సణుగుడు"లో విమర్శించిన వీరాజిగారికి అభినందలు తెలుపకుండ ఉండలేక పోతున్నాను ఈ వారం (23 1 76) కథల్లో "చీమలు పెట్టిన పుట్టలు" ఏమీ బాగా లేదు

టి. లక్ష్మీనాగరాజు, (జమ్మల మడుగు.)

* * *


ఆడపిల్లలతో ఏర్పడిన స్నేహాన్ని స్నేహంగా కొనసాగించలేని నేటి మగవారి సంకుచిత మనస్తత్వానికి దర్పణం నాగభైరవ ఆంజనేయులుగారి 'ముగింపు ఇంతే'(23 1 76 పత్రిక) ఈ కథ స్వీట్ అండ్ సింపుల్ "సామాన్యుని సణుగుడు" చదువు తుంటే ఎవరో ఎదురుగా నిలబడి మాట్లాడు తున్నట్లనిపిస్తుంది

డి అరుణకుమారి, సుజాత, (వేపిదేవి)

* * *

2 1 76 సంచికలో సినిమాల గురించి సామాన్యుని సణుగుడు చాలా బాగుంది సినిమాలు చూసేవారిలో 'మాస్' ఎవరో 'క్లాస్' ఎవరో చక్కగా చెప్పినారు ఈ రోజుల్లో కేకలు, అర్థంలేని కామెంట్స్ పై తరగతుల నుండే ఎక్కువగా వినిపించటం చూస్తే నిజమైన మాస్ వీరే అనిపిస్తుంది

ఎస్ మధుసూదనరావు (భీమవరం)




హైదరాబాద్ నోట్ బుక్

లలితకళా అకాడెమీ సమావేశాలు

శ్రీ పాకాల తిరుమలరెడ్డి ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ కార్యదర్శి కాగానే జరిగిన గొప్ప మార్పులలో ఒకటి అకాడమీకి అనుబంధంగా ఉన్న సంస్థల ప్రతినిధుల మహాసభ ఏర్పాటుచేయడం, ప్రదర్శనంలో పెట్టిన ప్రతి కళాఖండాన్ని కాటలాగులో ముద్రించడమూను ఈ మహాసభ జనవరి 6, 7, 8, 9 తేదీలలో కళాభవన్‌లో జరిగాయి విద్యా సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు 6వ తేదిన అనుబంధ సంస్థల ప్రతినిధుల మహాసభను ప్రారంభించారు అకాడెమి అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు శ్రీ పాకాల తిరుమలరెడ్డి ప్రసంగిస్తూ, గుంటూరు, సిద్దిపేట, కర్నూలులలో చిత్రశాలలను నెలకొల్పడానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు ప్రారంభంలో అకాడెమీ కోశాధికారి శ్రీ కొండపల్లి శేషగిరిరావు స్వాగతం చెప్పారు ఈ చర్చలలో శ్రీయుతులు కొండూరు వీరరాఘవాచార్యులు, స్వర్ణ సుబ్రహ్మణ్య కవి, ఎం ఎస్ మూర్తి, జి ఎస్ మూర్తి, చంద్రావూరి నాగభూషణచార్యులు, వర్ధమాని మధుసూదనరావు, పి రంగాచార్యులు, జి ఉమామహేశ్వరరావు, వి ఎ. టోణపే, పి వేణుగోపాలరావు, సత్యనారాయణ, కె రాజయ్య, పి టి రెడ్డి, పి

"సృష్టిక్రమం"



జనవరి రెండవవారంలో జరిగిన 14వ ఆంధ్ర ప్రదేశ్ కళా ప్రదర్శనలో బంగారు పతకం పొందిన శిల్పం. శిల్పి – శ్రీ జి బాబు

నమ్మా - నమ్మకపో

ఆస్ట్రేలియాలోని రైతులు తమ పంటలను 'కంగారూ'లు నాశనం చేసేసి, తమ నోటిముందు తిండిని పోగొడుతున్నాయని గొడవ చేస్తున్నారు నేషనల్ పార్క్సు అండ్ వైల్డ్ లైఫ్ సర్వీస్ డైరక్టర్ డాక్టర్ మైఖేల్, కంగారు శరీరంలో యాభై రెండు శాతం తినడానికి పనికి రావటమే కాక రుచికి కూడా బాగుంటుందని, మంచి బలంకూడా యిస్తుందని చెల్పాడు ఇటు రైతులకు కంగారుల గురించి కంగారూ తగ్గుతుంది ఆస్ట్రేలియనులకు మంచి తిండీ దొరుకుతుంది

మిస్టర్ అండ్ మిసెస్ లార్స్ రోజెన్ గ్రైన్, వారి రెండేళ్ళ కూతురు 'అన్నా'ను అమెరికాలో వుంచి, స్వీడన్‌లోని తాత-బామ్మలకు అక్కడ అమర్చిన తెరమీద కనపడేటట్లు చేశారు తాత, బామ్మలు స్వీడన్‌లో తెరమీద 'అన్నా'ను చూస్తూ ఆమెతో మాట్లాడారు అలాగే 'అన్నా' కూడా అమెరికాలోని వాళ్లింట్లో తెర మీద తాత, బామ్మలను చూస్తూ మాట్లాడింది. ఈ బొమ్మ కనిపించే టెలిఫోన్‌ను అమెరికా, స్వీడన్‌ల మధ్య డిసెంబర్ 1971 లో ప్రారంభించారు.

★ సృష్టిలో పనికిరానిదంటూ లేదేమో – దేనికీ పనికిరాదని పారవేసే చెత్తనుంచి, ఆఫ్‌సెట్ ప్రింటింగుకు పనికివచ్చే కాగితాన్ని తయారు చేస్తున్నారు – అమెరికాలోని సెయింట్ రిజిస్ పేపర్ కంపెనీవారు. ఇన్నాళ్ళూ పాత కాగితాలనుంచి – కాగితాలను తయారు చేయటమే జరిగింది. ఇప్పుడు పారేసిన కాగితాలే కాకుండా, మిగతా చెత్తనుంచీ కూడా చక్కటి కాగితాన్ని తయారు చేస్తున్నారు.

సేకరణ : "విమలా గౌతమ్"

ఎస్ ఎన్ పట్నాయక్, బి ఎ రెడ్డి, జనార్ధనరావు మున్నగువారు పాల్గొన్నారు

కళాకారుల, కళాభిమానుల, కళా విమర్శకుల మహాసభ 7వ తేదీన జరిగింది దీనిని సాంకేతిక విద్యా శాఖామాత్యులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రారంభించారు

"సోషలిస్టు పద్ధతి సమాజ వ్యవస్థలో కళ, "కళాకారుల సమస్యలు" అనే విషయాలపై చర్చలు జరిగాయి శ్రీయుతులు తిరుమల రామచంద్ర, ఎం వి రజాక్‌ఫరూకీ, కె యాదగిరి, ఆర్ ప్రభాకరరావు, కె రామానుజరావు, ఆర్ ప్రభాకరరావు, ఎస్ రమాకాంతం, వఝ్ఝు శ్రీనివాసశర్మ, వి వి టోణపే, వేలూరి రాధాకృష్ణ, డ సోమేశ్వరరావు, బి వి రెడ్డి, ఎం ఎస్ మూర్తి కె రాజయ్య, మారేమండ శ్రీనివాసరావు, ఎక్కా యాదగిరిరావు, డాక్టర్ డి వి రాజారావు, హెచ్ వి రామగోపాల్ తమ వ్యాసాలు చదివారు

8వ తేదీ అకాడమీ కార్యవర్గ సమావేశ

9వతేదీ సాయంకాలంరాష్ట్ర లలితకళా జరిగింది అకాడమీ 14వ కళా ప్రదర్శనాన్ని, శిల్పారామాన్ని ఆర్థిక సమాచార శాఖామాత్యులు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభించారు అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి ప్రసంగిస్తూ, ఉగాదినాటికి 12 మంది ప్రముఖ చిత్రకారుల జీవిత విశేషాలు, కళాసేవ తెలిపే మోనోగ్రాఫ్‌లను, ప్రచురిస్తామన్నారు ప్రారంభంలో అకాడమి కార్యాలయ కార్యదర్శి శ్రీ మామిడిపూడి కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు తరువాత నిరుడు అకాడమీ విశిష్ట సభ్యులుగా ఎన్నికయిన శ్రీయుతులు నరోత్తమరెడ్డి, పాకాల తిరుమల రెడ్డి, అంట్యాకుల పైడిరాజులను మంత్రి శ్రీ రంగారెడ్డి అకాడమీ పక్షాన కాశ్మీరు శాలువ, బంగారు పతకం, వెయ్యిన్నూట పదహారు రూపాయలతో సన్మానించారు వారి జీవిత విశేషాలను శ్రీ కొండపల్లి శేషగిరిరావు ఉదాత్త మధుర శైలిలో తెలిపారు ప్రదర్శనంలో ఉత్తమోత్తమ కళాఖండంగా ఎన్నికయిన "సృష్టిక్రమం" అనే శిల్పం రచించిన శ్రీ జి బాలుకు బంగారు పతకం, 500 రూపాయల నగదు బహుమతి, ఉత్తమంగా ఎన్నికయిన కళాఖండాలు రచించిన శ్రీయుతులు పి గౌరీశంకర్, ఎం వి కరీం, మనోహన్‌దత్, నరేంద్రరాయ్, నాజర్ మొహమ్మద్, డి. ఎల్ ఎన్ రెడ్డి, కె నారయ్య, శ్రీ హరిభోలేకర్‌లకు 500 రూపాయలనగదు బహుమతిని మంత్రి అందజేశారు

ఈ కళా ప్రదర్శనంలో మొత్తం 61 కళాఖండాలున్నాయి.

సాహిత్య అకాడెమీ ఉత్సవాలు

జనవరి 17, 18, 19 తేదీలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ వార్షికోత్సవాలు చలోక్తులతో, వక్తల పరస్పర విజిగీషతో రసకంగా జరిగాయి 17 వ తేదీన కళాప్రపూర్ణ శ్రీమతి భానుమతీరామకృష్ణ, అకాడెమీ అధ్యక్షుడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మహిళాసంవత్సరం పొడిగింపు పై ప్రతికూల అనుకూల ప్రసంగాలు చేస్తున్నారా అనిపించింది ఆ నాటి ప్రధానాంశం "20 వ శతాబ్దం లో తెలుగు సాహిత్యము–మహిళలు ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణతో గౌరవించిన శ్రీమతి భానుమతిని అకాడెమీ ఈ సందర్భంలో సన్మానించదలచింది ఈ సమావేశానికి అధ్యక్షత వహించవలసిన శ్రీమతి ఆవుల జయప్రదాదేవి రాలేకపోయినందున డాక్టర్ గోపాలరెడ్డి స్థానాపన్న అధ్యక్షులుగా వ్యవహరిస్తూ, అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని ఈ శతాబ్దమంతా పొడిగించాలని, శ్రీమతి భానుమతి సంగీత సాహిత్య నాట్య చిత్రకళాది వివిధ లలిత కళలలో నిష్ణాతురాలు గనుక రవీంద్ర కవీంద్రునితో పోల్చదగినట్టి వారని "సకలకళాప్రపూర్ణ అని బిరుద మివ్వవచ్చని అన్నారు శ్రీమతి భానుమతి సన్మానానికి సమాధానం చెబుతూ "అంతర్జాతీయ మహిళా సంవత్సరం జీవితమంతా పొడిగించినా ఆడవాళ్లు చేసేదేమీ ఉండదు. ఇద్దరు ఆడవాళ్లు ఒక చోట చేరితే ఘర్షణతప్పదు. మహిళా సంవత్సరం అనీ, అదనీ, ఇదనీ అనడం పాశ్చాత్యుల పద్ధతిగాని, మన భారతీయులు స్త్రీని శక్తి స్వరూపిణిగా ఏ నాడో గుర్తించారు అన్నారు. "గోపాలరెడ్డిగారు నన్ను టాగూరుతో పోల్చారు. దానికి నేను అర్హురాలినో, కానో మీరే నిర్ణ

(41 వ పేజీ చూడండి)

కేరళలోని శబరిమలైపై వేంచేసివున్న అయ్యప్పకు ఆంధ్రులలో కూడా ఎక్కువ సంఖ్యలో భక్తులున్నారు. విజయవాడ సమీపాన గొల్లపూడి గ్రామంలో అయ్యప్పకి దేవాలయం కూడా భక్తులు వెలయించారు.



"పారూ! పారూ! ...."

"ఏమిటా అఱుపులు దేవదాసుగారూ!" అంటూ వంటింటి ఒయటకు వచ్చింది పార్వతి.

నిజం చెప్పను

విమలారామం



"ఎవరొచ్చారో చూదామరి!" అన్నాడు విశ్వం

పార్వతి ప్రకాశాన్ని ఎగాదిగా చూసింది

చిరునవ్వు నవ్వి తలదించు కూర్చున్నాడు ప్రకాశం

"ఏమిటాచూపులు? పెళ్ళికొడుక్కి దృష్టి తగులుతుంది" అని నవ్వాడు విశ్వం

"లక్కయ్య దృష్టి తమ్ముడికి తగల్దు లెండి ఏమయినా కొంటె మాపులంటే మీ బావగారివే తగలాలి. అన్నట్టు తమ్ముడూ! మరి మఱదల్ని తీసుకువస్తానని వారంనాడు చెప్పావు! రావటమే ఇన్నాళ్ళకి పైగా ఒంటరిగానా?"

"క్రొత్త కాపురం. క్రొత్త ఇల్లాలు. మరి కొన్నాళ్ళు పానీ దారిలో పడనాడు." విశ్వం మేలమాడాడు

అప్పటికి ప్రకాశం గొంతు పెగిలింది. "లేదక్కయ్యా! నేనొంటినుంచి రాలేదు. బజారుకి పనిమీద వచ్చి మిమ్మల్ని చూడాలని పించి ఇలా వచ్చేసాను ఒకటి రెండు రోజుల్లో రాధను తీసుకువస్తాగా!"

"చూసారా మరి మా తమ్ముడంటే!" అని భర్తని గేలిచేసింది పార్వతి

"అయితే నమ్మమంటావ్"

"మీరు నమ్మకపోతే మాకొచ్చే నష్టమేం లేదు"

"పోన్లే, కష్టపడి వచ్చాడు — కాఫీ అయినా ఇయ్యి"

"పాపం, మీరు చెప్పకపోతే ఇవ్వను కామాలు" అని మూతి బిగించి భర్తని పరిహసించింది భామామణి

నవ్వు దాచుకొని ఆప్యాయంగా మిత్రుడిని పరీక్షగా చూశాడు "ఓరి పెళ్ళి కొడకా! అసలు సంగతేమిటో చెప్పకుండా నన్నాడిపోసుకుంటావెందుకు? కన్నెత్తి చూడ్డం లేదా? పన్నెత్తి పలకటం లేదా? మురిపించి ముట్టుకోనివ్వటం లేదా? నవ్వటం లేదా! నవ్వించటం లేదా! ఏమిటి నీ బాధలు?"

"నువ్వెలా ఊహించావోకాని .. ఇప్పుడు నువ్వు చెప్పినవేవీ చేయటంలేదు. నన్ను చేయనీయటమూ లేదు" ప్రకాశం ఏదో సిగ్గుతో ముడుచుకుపోతున్నాడు

"పోనీ పోట్లాడుకున్నారా?'

"ఉహూ!"

"అంటే, కుస్తీపట్టని కాదు మాట మాట వచ్చిందా అని" అని నవ్వాడు విశ్వం.

"లేదు అదేంలేదు మాట మాట రావ టానికి కల్సి కాపరంపెట్టి ఎన్నాళ్లయిందని? అదీకాక, నేనెలా మాట్లాడతానో నీకు తెలియదా?"

సాలోచనగా అన్నాడు విశ్వం. "మీవాళ్ల గురించి గొప్పగా చెప్పుకోవటం — లేకపోతే, వాళ్ల వాళ్లని చిన్నబుచ్చటం అలాంటి వేవన్నా .."

"ఛ! అంత చిన్నబుద్ధి నాకెలా ఉంటుం దనుకున్నావురా!"

"అహా అనుకుంటున్నాను. పోనీ, అప్పట్లు ముచ్చట్లు తీర్చినవి చాలలేదని .. అలాంటి వేవన్నా"

"ఒదేం ప్రశ్నరా విస్సూ! నువ్వు కావాలని రానని నాదాన్ని చేశావ్? ఇంకా అలాంటి అసంతృప్తి మాటలు ఎలా మాట్లాడతాను? నా మనస్సెటువంటిదో నీకు తెలియదూ?"

"ఏమీ కాలేదంటావ్! ఏదో అయినంత హడావిడిగా చేస్తోందంటావ్! మరెందుకు

పార్వతి లోపలికి వెళ్ళగా చూసి విశ్వం చేతులు పట్టుకుంటూ, "నీతో అర్జంటుగా మాట్లాడాలిరావిస్సూ!" అన్నాడు ప్రకాశం రహస్యంగా

"అయితే, బయటకు పోదామా!"

"ఆ! అక్కయ్య వినటం అంత మంచిది కాదు"

"సరే, చక్రం అడ్డువేస్తాలే!" అని నవ్వాడు విశ్వం

పార్వతి కాఫీ కప్పులతో వచ్చింది

కాసేపు కబుర్లు చెప్పుకున్నారు ప్రకాశంకి పెళ్ళయి నెలయింది క్రొత్త కాపురంపెట్టి పది రోజులయింది అసలు పెళ్లి కుదిర్చిందే విశ్వం, పార్వతీను విశ్వం ప్రకాశానికి చుట్టం కాదు—అంతకంటె ఎక్కువ. ప్రాణ స్నేహితు డన్న మాట చిన్న పార్వతి సొంత అక్క కంటె మిన్న

అతని క్రొత్త కాపురం గురించి తరచి తరచి అడిగింది పార్వతి. ఆమెకు సంతృప్తి కలిగేలా జవాబులిచ్చాడు ప్రకాశం

ఇంతలో పసిపిల్లవాడు నిద్రలేవటంతో పాలు పట్టటానికి లేచింది పార్వతి

"మరి నే వెళ్ళొస్తా నక్కయ్యా!" అన్నాడు ప్రకాశం

"అప్పుడేనా! కాసేపు కూర్చోవూ?"

"నీ పిచ్చికాని పెళ్ళాన్నక్కడ పెట్టు కొని మనతో వాడికి పనేముంది చెప్పు ఆట్టే సేపు ఆపితే మనల్ని తిట్టుకుంటాడు కూడాను. నేనలా మీ తమ్ముణ్ణి వీధి మొగదాకా సాగనంపి వస్తా"

"వీడి మాటలు నమ్మకక్కయ్యా!"

"ఆయన, ఆయనమాటలు మనకి క్రొత్తేమిటికాని రేపు తప్పకుండా రాధను తీసుకురా తమ్ముడూ!"

"అలాగే!"

మిత్రులిద్దరూ వీధినపడ్డారు ఐదు నిమిషాల్లో ఎవరూలేని చోటు చూసుకొని మరీ వాళ్ళు విప్పారు లంతవరకు ఎవరిఆలోచనల్లో వాళ్ళున్నారు.

"ఏమిట్రా చెప్పాలన్నావ్?"

"ఉదే ఎలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాను"

"ఎలా చెప్పినా అర్థంచేసుకుంటాను. అసలు సంగతేమిటో చెప్పు ముందు"

"రాధ సంగతే నాకు అర్థం కావటం లేదురా?"

"అంటే ?"

"వచ్చిననాడు ఎంత చలాకీగా ఉందో నువ్వే చూశావుకదా! మొదటి మూడు రాత్రిళ్ళు ఎంత మురిపించిందో నేన్నీకు చెప్పానుకదా!." ప్రకాశం బుగ్గలు ఎర్ర పడ్డాయి

విశ్వం నవ్వాడు. "ఇప్పుడు ప్రణయ కలహం ప్రారంభించిందా ఏం?"

"ఏమో అదేమిటో అర్థమైతేగా అసలు"

"ఏమంటుంది? రాత్రింబగళ్ళు గదివిడిచి రానివ్వటంలేదా?.. మంచం మీంచి దిగ నివ్వటంలేదా ?"

"వేళాకోళం కాదురా! సీరియస్‌గానే చెపుతున్నాను"

మూతి ముడుచుకుంటుంది ... ముట్టుకోవద్దంటుంది! . ఆ! ఒకవేళ పక్కింటి పంకజాక్షి పళ్ళు ముత్యాల్లా ఉన్నాయనో ఎదురింటి ఎలనాగ కళ్ళు కలువ రేకుల్లా ఉన్నాయనో మరో జఘన సుందరి"

"పోరా! నేను గుడుసుళ్ళుపడి చస్తుంటే నీకంతా ఆటగా ఉంది"


విశ్వం గలగల నవ్వాడు "ఈమాత్రం వేళాకోళానికే మగాడివి — నువ్వే మూతి ముడుచుకున్నావే అలాంటి మాటలంటే ఆడపిల్ల.. అందులో క్రొత్త పెళ్లాం కలహాంతరిత కాకుండా ఉంటుందా ?"


"అబ్బే,అలాంటి మాటలేం లనలేదురా! .. అదీకాక"

" రాధంత అందమైనది ఆ మట్టు ప్రక్కల ఉంటేగా అసలు! "

ప్రకాశానికే నవ్వు వచ్చింది.

"మరయితే, అమ్మాయి ఎందుకలిగిందం





టావ్?" అన్నాడు విశ్వం సాలోచనగా ఎటో చూస్తూ

"అదే అర్థం కావటంలేదు సరిగా మాట్లాడదు అసలు తనంతట తను పెదవి కదపదు ఏదయినా అడిగితే ముక్తసరిగా ముగిస్తుంది. తలదించుకుని ఏదో తపస్సులో కూర్చున్నట్లుంది. ముఖం నావైపు త్రిప్పుకుంటే చేతులు త్రోసేస్తుంది రెండు మూడు రాత్రిళ్లు నుంచి విడిగా పడుకుంటోంది బ్రతిమాలాను — బామాలాను ఏంచేసినా ఉలకదు—పలకదు. కొంచెం బలవంతం చేయబోతే తనకొంట్లో బాగోలేదంటుంది. పోనీ, డాక్టరి దగ్గఱకి వెడదామంటే వద్దంటుంది బయట సరదాగా తిరుగుదామన్నా ఇష్టపడదు ఆఖరికి అక్కయ్య దగ్గరకి తీసుకువస్తే అసలు విషయం బయట పడుతుందేమో అని ఆశించాను. అందుకూ ఒప్పుకోలేదు అసలు తనకెక్కడికీ వెళ్లాలని లేదంది పోనీ, వాళ్ళ వాళ్ళ గురించి బెంగ పెట్టుకుందేమో — అని వాళ్లని పిలిపించనా— అని అడిగాను వద్దంది. లేకపోతే, పుట్టింటికి వెడతావా—అని అడిగితే జవాబివ్వదు అసలు ఆమె బాధేమిటో చెప్పకుంటేగా తెలిసేది! మూడు రోజుల్లో మనిషి మూడోవంతుకు తగ్గిపోయిందంటే నమ్ము. ఆ పెళ్లినాటి కళ అంతా ఏమయిందో ఆమె ఎందుకంతగా దిగజారిపోయిందో నాకర్థం కావటంలేదు రెండు రోజుల్నించి నాకు మనస్సు మనస్సులో లేదు మా క్రొత్త కాపురం ఇలా చిక్కుల్లో పడుతోందని ఏమని అక్కయ్యకు చెప్పను? అందుకనే. మీ యింటికి రావటంకూడ మానుకున్నాను ఇలా ఆట్టేకాలం సాగితే నాకు మరింత మతిపోతుందని భయపడి ఇలా పరుగెత్తుకు వచ్చాను"

విశ్వం మాట్లాడలేదు. నిమిషంసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు

ప్రకాశం అతనివైపు ఆత్రుతగా చూస్తూ కూర్చున్నాడు

ఉన్నట్టుండి విశ్వం అడిగాడు "సునంద సంగతిగాని రాధకి చెప్పావా?"

ప్రకాశం ఉలిక్కిపడ్డాడు అతని ముఖం వెల తెలబోయింది

"ఏమిట్రా అలా చూస్తావ్? అడిగిన దానికి చెప్పు"

అప్పటికే నీరస పడిపోయాడు ప్రకాశం "ఊఁ! చెప్పాను"

"ఎంత పనిచేసావురా! ఇంత తెలివి తక్కువవాడివని నేనెప్పుడూ అనుకోలేదు" అన్నాడు విశ్వం ఉసూరుమంటూ

ప్రకాశం అప్పటికే సగం ముడుచుకుపోయాడు తను చేసింది తప్పని స్నేహితుడనటం అతనికి రుచించలేదు "నేనేం ఘోరం చేయలేదు జరిగిందేదో రాధకు చెప్పాను ప్రేమలో మనస్సుల్ని నింపుకొనే వాళ్ళ మధ్య ఎటువంటి అరమరికలు ఉండకూడదని"

"నీకు సునందకి మధ్య జరిగిన పురాణమంతా పెళ్లానికి చెప్పుకున్నావ్! అందులో క్రొత్త పెళ్లానికి! పైగా అది నేరం కాదంటావా? ఏం—ఘనకార్యం అనుకుంటున్నావా? పెళ్లామా!.. నా గుండెల్లో నీకంటె ముందొకర్తి కాపురం చేసిపోయిందే— అని అంటే ఏ ఆడదయినా అందులో క్రొత్త పెళ్లికూతురు — ఎలా సహించి ఊరుకుంటుందనుకున్నావురా!"

"సునందతో ఎంత పరిచయం వుందో నీకు మాత్రం తెలీదా? ఇందులో అపార్థం చేసుకోవల్సిందేముందని? సరదాగా సినిమాలకి వెళ్లామని.. రెండు మూడుసార్లు పిక్నిక్‌లకి వెళ్లామని చెప్పినంత మాత్రాన"

"పెద్దవాళ్లొప్పుకుంటే పెళ్లి కూడ చేసుకుందామని కూడా చెప్పకపోయావ్!"

ప్రకాశంకి ఉక్రోషంతో కళ్ళు నీళ్ళు తిరిగాయి "నిజం చెప్పటం కూడ తప్పంటావా విస్సా!"

"పిచ్చివాడా! నిజం చెప్పాలంటేదని ఆ మాత్రం తెలియదుట్రా! నిజమో నిజమో అని మనం ఏడుస్తాం కాని అసలు అబద్ధాన్ని కున్న అవసరం నిజానికి ఎప్పుడూ లేదురా! సత్యహరిశ్చంద్రుడి కథ మన పెద్దవాళ్ళు అంత ఇదిగా ఎందుకు చెప్పారంటావ్! నాయన్లారా! ఎప్పుడూ నిజం చెప్పి అన్ని అవస్థలు పడకండిరా అని బోధించటానికే!"

"పోరా! నీ వేళాకోళం నువ్వూను"

"పరిహాసం కాదురా వెర్రినాయనా! నేను చెపుతున్న ఈ మాట మాత్రం నిజం! చాలా చాలా నిజాలున్నాయి చూసావ్! అవెప్పుడూ చెప్పకూడనివే అంతెందుకు ఇప్పుడు నువ్వొక నిజం చెప్పావ్! నీ రాధ నీ పాత కథను సరదాగా తీసుకుంటుందని... నీ తప్పు లు

క్షమించి నీ నిజాయితీని మెచ్చుకొని మేక తోలు కప్పుతుందని ఏవేవో పిచ్చి ఊహలకి పోయి ఆకాస్తా చెప్పేసావ్! ఇప్పుడేముంది? ఆ కొత్త కాపురంలో నెరుసు రగిలింది.. అసలు ఆ నిజమంటూ ఒకటుందని తనకు తెల్సి నిన్ను నిలదీసి అడిగిందంటావా?"

"ఉహూఁ"

"మరెందుకు చెప్పావ్?"

"నేనేం పనిగట్టుకు చెప్పలేదు"

"అదేరా పిచ్చి ప్రకాశం! అమ్మాయి నిన్ను కబుర్లలో పెట్టి నీ గుట్టు మట్టు లాగిందేమో!"

"అదేంకాదు ఏదో కాలేజీ కబుర్లు వచ్చాయి సునంద మాట వచ్చి"

"అప్పుడు వెంటనే నా మాజీ ప్రియురాలు అని గొప్పగా చెప్పేసుంటావు"

"ఒకవేళ చెప్పానే అనుకో—అంతలో నన్ను దూరంగా త్రోసేయటంవల్ల ప్రయోజనమేముంది?"

"ఓరి చిట్టితండ్రీ! ఆడదాని మనస్సు ఎంత పదునుగా ఉంటుందో నీకేంతెల్సు! ఏమంత అనుభవముందని? సునంద ఎవడినో పెళ్లి చేసుకుపోతే మూడురాత్రిళ్లు పగళ్లు కంటికి ధారగా ఏడ్చావు తర్వాత రాధని చూపించి పెళ్లాడరా పెళ్లికొడకా అంటే ఎగిరి గంతేసావ్! ఇప్పుడదే రాద మూతి ముడుచుకుంటే గిల గిల కొట్టుకుంటున్నావ్!"

"ఇప్పుడు నా మనస్సులో - నువ్వుతప్ప ఎవ్వరూ లేరని చెప్పటం తప్పంటావా?"

"కాదు ఒకప్పుడు ఎవరో ఉండి వెళ్లారనటం తప్పు"

"ప్రేమించే మనసుంటే తప్పేమిటో ఒప్పేమిటో తెల్సివస్తుంది"

విశ్వం నవ్వాడు "అయితే, రాధ మీద నీకంత ప్రేముందంటావ్!"

"ఏం? నీకనుమానమా!"

"అసలు ప్రేమంటే ఏమిటి?"

"ఇదేమన్నా సినిమా అనుకున్నావా— డైలాగులు దంచటానికి!?

"జీవితంలో వాటి అవసరం లేదనుకున్నావా? నీకో నిజం చెప్పనా? అహఁ! నీతోచెప్పవల్సినదేలే! నీకు సంబంధించినదేలే!"

"ఏమిటది?"

"ఆనాడు సునంద మీదున్నదీ ప్రేమ కాదు— ఈనాడు రాధమీదున్నదీ ప్రేమకాదు. ఇంకా ప్రేమించటమంటూ నీకు తెలియనే తెలియదు .."

ప్రకాశం ముఖం విచ్చిబడింది.

"కోప్పడకు నీకింకా ఆ అవకాశంరాలేదు. నమ్మలేవుకదూ !"

"అర్థం పర్థంలేని మాటలు ఎవరు మాత్రం నమ్మగలరు !"

విశ్వం నవ్వాడు "పోనీ, నా సంగతొకటి చెపుతాను. వింటావా ?"

"చెప్పు."

"ఆ మధ్య వెంకట్రావని నా ఫ్రెండొకడు కనిపిస్తే పరిచయం చేసాను. గుర్తుందా?"

"ఆ! లవ్ మారేజ్ చేసుకున్నాడని చెప్పావు కూడాను"

"వాడి శ్రీమతి సంగీత. ఆమె, వాడు, నేను అంతా క్లాసుమేట్సుం ఆమె అందరి లాంటిది కాదు ఓ స్టెప్ ఫార్వార్డ్ ... అర్థమయిందా? నువ్వు ప్రేమించి పెళ్ళిచేసుకుంటానంటే భయపడి పారిపోయిన సునంద లాంటిది కాదు. మనం సరదాగా ప్రేమించుకొని— ఆ తర్వాత చక్కగా పెళ్ళిచేసుకుందాం. అని నన్ను రారెత్తించిన సాహసికురాలు!"

నిజం చెప్పకు

ప్రకాశము నవ్వాడు "మరి ఆమె ప్రపోజల్ కి ఎందుకొప్పుకోలేదు నువు! ."

"పెళ్ళి చేసుకొని ప్రేమించుకుంటే మంచిదని నేనన్నాను ఆ పెళ్ళేదో ఉద్యోగం వచ్చాక చేసుకుందామనీ అన్నాను"

"ఛ! ఇంత పాత చింతకాయలాంటి మనిషేమిటని ఆ వెంకట్ని ప్రేమించిపెళ్ళాడేసిందన్న మాట!"

"అవును. ఆమె లెక్కలో ప్రేమించుకొని చేసుకున్నదే పెళ్ళి— పెళ్ళాడి ప్రేమించటం అదంతా హంబగ్!"

"వెంకట్ నిజంగా లక్కీ ఫెలో"


విశ్వం నవ్వాడు. "అనే అంతా అనుకుంటారు కాని, అసలు సంగతి వింటే అతనంత పూర్ ఫెలో లేడని నువ్వంటావు!"

ప్రకాశం ఆశ్చర్యపోయాడు "ఏం?"

"కాలేజీలో చదువుకునే రోజుల్లో సరదాలకి—షికార్లకి కావల్సినంత ఓపిక, తీరిక ఉంటాయి కాని, అదే జీవితంలో స్థిరపడ్డాక కోరిక ఉన్నా అవకాశాలుండవు ఉత్సాహమున్నా తీరుబడి వుండదు మాసంగతే తీసుకో! పెళ్ళయిన కొత్తలో మా అక్కయ్య, నేను ప్రతీ సాయంత్రం బయటకు షికారు వెళ్ళే వాళ్ళం. హోటలుకనో, సినిమాకనో, షాపింగ్కనో— దేనికో ఒకదానికి విసుగనేది లేకుండా తిరిగేవాళ్ళం— . మరిప్పుడు? నెలకోసారి బయటకు వెళ్ళటమే గగనం ఆఖరికి చీర కొనుక్కోవల్సివచ్చినా— నన్నే చీరలో చూడాలని మీకు ముచ్చటగా ఉంటుందో— అది మీరే తెద్దురూ— అంటుంది మీ అక్కయ్య! . అలాగని మా ప్రేమ తగ్గిపోయిందంటావా?"

"నేనందామన్నా అక్కయ్య ఒప్పుకోదుగా!" అని ప్రకాశం నవ్వాడు

"ఇది మాటవరస కనుకునేది కాదురా! దీని వెనకాల కొన్నేళ్ళ కద వుంది తమ పెళ్ళయిన తర్వాత కనిపించినప్పుడల్లా నన్ను చూసి 'పిరికివాడి' నన్నట్లు చూసేది సంగీత.





నేను లవ్ మారేజ్ చేసుకొని ఎంత సుఖం అనుభవిస్తోందో ప్రతి మాటలోను— ప్రతి చేతలోను ప్రతిఫలింపజేసేది నిజంగా నేను ఛాన్సు పోగొట్టుకున్నానా అని చాలాకాలం మథనపడుతూండేవాడిని ఆఖరికి వెంకట్రావు అదృష్టానికి అసూయపడే స్థితికి కూడా దిగజారాను ఆ తర్వాత కొన్నాళ్లకి ఉద్యోగం రావటం—పార్వతితో పెళ్లి నిశ్చయం కావటం ఒకేసారి జరిగాయి! సంగీత మాటలు అబద్ధం చేయాలన్న అభిలాషకన్న నా నమ్మకాన్ని నిరూపించుకోవాలన్న ఆరాటం నాకెక్కువగా ఉండేది ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగీత సంసారం కన్న — పెళ్లి చేసుకొని ప్రేమించుకున్న నా జీవితమే ఎక్కువ శాంతితో నిండిఉండాలని అనుకుణం కోరుకొనేవాడిని పార్వతితో కొత్త జీవితం ఎంత మధుర మయంగా గడిచిపోతున్నా — ఆ హృదయ స్పందన అంతా నిజంగా పెంచుకుంటున్న ప్రేమవల్లనా — లేక వయస్సులో చిన్న ఆకర్షణ మాత్రమేనా—అని అప్పుడప్పుడు అనుమానం వచ్చేది ఆ సందిగ్ధావస్థలో నేనాళ్ళేకాలం ఉండాల్సిన అవసరం లేక పోయింది మా ప్రేమ స్వచ్ఛమైనదని — సంగీత సంసారానికెందులోను తీసిపోదని మరి కొన్నాళ్లకి నాకు తెల్సుకొనే అవకాశం కలిగింది '

"ఏం జరిగింది ?" కుతూహలంగా అడిగాడు ప్రకాశం.

"పెళ్లయిన కొన్నాళ్లకే నాకు టైఫాయిడ్ వచ్చింది. అప్పటికింకా పార్వతికి నా దగ్గరంత చనువేర్పడలేదు నేను జ్వరంతో ఒళ్లు తెలియకుండా పడివున్న అన్ని రోజులూ —రాత్రింబగళ్లు నాకెంత సేవ చేసిందంటే— నా జ్వరం తగ్గటానికి ముందే ఆమెకీ జ్వరం ముంచుకొచ్చింది రెండు రోజుల దాకా ఆ సంగతి ఇంట్లో మా అమ్మకి—నాన్నగారికి కూడ తెలియనివ్వలేదన్నమాట ! ఆ పైన కోడలు పడిన శ్రమని వర్ణించటానికి ఆ అత్త గారికి మాటలే చాలలేదు ఆ తర్వాత పార్వతి తీర్చుకున్న మొక్కులు - వారం వారం ఉపవాసాలు — ఈ రోజుల్లో కూడ ఏమిటీ చాదస్తం అని నాకు నవ్వు తెప్పించినా — 'పోరా నీ వేళాకోళాలు నువ్వూను—అన్నాళ్లు ఆ పిల్ల ఎంత బాధపడిందో నీకేం తెల్సు—' అని అమ్మ నా మాటలు కొట్టిపారేసింది . సనాతన సంప్రదాయాన్ని ఆచరించటమేనా— లేక నిజంగా నామీద ప్రేమని వ్యక్తం చేసుకోటానికే పార్వతి ఈ వ్రతాలన్నీ చేస్తోందా— అన్న సందేహం నన్ను చాలాకాలం వెంటాడేది! అటువంటి సమయంలోనే మా మురళి ఆమె కడుపున పడ్డాడు పుట్టింటికి వెళ్లే ముందు 'ఆడదానికి పురుడు పునర్జన్మంటారు ఒకవేళ నాకేదయినా అయి పోతే 'అంటున్న పార్వతి మాటలు మరి రాకుండా ఆమె నోరు మూయగలిగాను కాని . . నా భయాన్ని మాత్రం తప్పించుకోలేకపోయాను రెండు నెలలపాటు నేను పడిన మథన ఇంతా అంతా కాదు! పార్వతి వెళ్లిపోయాక కాని నా జీవితాన్ని ఆమె ఎంత ఆక్రమించుకుందో తెలిసిరాలేదు! ఇంట్లో ఏ పని చేస్తున్నా ఆమె ఎదురుగా ఉన్నట్లే అనిపించేది — ప్రతి పనిలోను ఆమె పాలు పంచుకున్నట్లే ఊహించుకొనేవాడిని అంతలోనే ఆమె లేని వాస్తవంలోకి వచ్చి నిరుత్సాహంతో క్రుంగిపోయేవాడిని పార్వతి దగ్గఱ లేని లోటు నా కనుక్షణం అనుభవమయ్యేది. ఇంట్లో అంతా వేళాకోళం చేస్తున్నా పట్టించుకోకుండా—అత్తారింట్లో నవ్వుకుంటారేమో అన్న ఆలోచన అయినా లేకుండా పురిటికి మూడురోజులు ముందే పార్వతి దగ్గఱకి పరిగెత్తాను "

"ఆ తర్వాత అక్కయ్యతోపాటు నువ్వూ పురిటినెప్పులు పడ్డావన్నమాట !" ప్రకాశం నవ్వాడు.

విశ్వం కూడా నవ్వాడు. "అవును. అంత బాధ పడ్డాకనే మా ప్రేమెంత గాఢమయినదో నాకు తెల్సివచ్చింది. ఆ తర్వాత సంగీత కనిపించినప్పుడు గిల్టీగా ఫీలవవల్సిన అవసరం నాకు కలగలేదు. ఆమె చెప్పుకొనే లవ్ మారేజీలోని సుఖశాంతులతో మేమనుభవిస్తున్న మేరీడ్ లవ్‌లోని సుఖ సంతోషాలు ఏ మాత్రం తీసిపోలేదు..."

"మరి వెంకట్రావు పూర్ ఫెలో అని "

"ఆ సంగతే చెప్పబోతున్నాను నిజంగా సంగీత చెప్పుకుంటున్నట్లు అదే లవ్ మారేజ్ అయితే — అతను లక్కీ ఫెలోనే అయివుండేవాడు కాని సంగీత అతన్ని ఏనాడూ ప్రేమించ లేదు !"

ప్రకాశం ఆశ్చర్యపోయాడు. "మరి !"

"...కేవలం పెళ్లి చేసుకుంది !"

"అంటే, ప్రేమించింది నిన్నంటావా ?"

"ఊహుం ! .. అని నేననటంలేదు. అనుకోవటమూలేదు. నిజం చెప్పాలంటే ఆమె ఎవ్వరినీ ప్రేమించలేదు — అసలామెకు ఇంకొకరిని ప్రేమించటమే చేతకాదు... ఆమె ప్రేమించిన వ్యక్తంటూ ఒకరుంటే అదెవ్వరో కాదు — ఆమే !"

"చిత్రంగా చెపుతున్నావ్ !"

"జరిగింది వింటే చిత్రంకాదని నీకే తెలుస్తుంది. అసలు సంగీతకి కావల్సింది తను

నిజం చెప్పకు

ప్రేమించే భర్త కాదు—తన్ను ప్రేమించే ప్రియుడు కాదు! ఆమె కోరుకొనేది నలుగుర్లోను గుర్తింపు అటే తనేంచేసినా నలుగురు మెచ్చు కోవాలని కోరిక. అందుకనే, తనో అసాధారణ మైన వ్యక్తి నని నిరూపించు కోవాలని నాతో ప్రేమ సంగతి ఎత్తింది నేనే ఆనాడు అవునని ఉంటే—ఇప్పుడా పూర్ ఫెలోని నేనయి ఉండేవాడిని . . పాపం, వెంకట్రావు ఎంతో మంచివాడు కనుకనే, ఆమె ఏం మాట్లాడుతున్నా — ఏం చేస్తున్నా సహిస్తున్నాడు! ఆమధ్య వచ్చినప్పుడు అతను చెప్పుకొని ఒకటే ఇదయ్యాడు "

"ఆవిడేమంటుంది?"

"ఏమంటుంది? అతని ప్రేమ ఒట్టి బూటకమట! నిజమైన ప్రేమ ఎప్పుడూ ఒక్కలాగే ఉంటుందిట! ఆమె దృష్టిలో నిజమైన ప్రేమంటే — పెళ్ళాం కావాలంటే ఆఫీసు ఎగగొట్టయినా మొగుడు సినిమాకి రావాలి ఏం కొనమంటే అది కొనాలి — ఎప్పుడు కొనమ్మంటే అప్పుడు కొనాలి ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావాలి — ఆమె వద్దంటే అతను వెళ్ళాల్సిన ప్రయాణం కూడా మానుకోవాలి! ఇదీ ఆమె కాన్సెప్ట్ ఆఫ్ లవ్! ఎప్పుడయినా వీలులేక ఆమె చెప్పినపని అతను చెయలేక పోయాడనుకో — ఇంకాపూట ఇంట్లో నిరాహారదీక్ష చేసిందన్నమాటే! ఎన్ని చేసినా భరిస్తున్నాడు కాని— ఆమె మాటిమాటికి అంటున్న ఒక మాటను మాత్రం అతను సహించలేకపోతున్నాడు! ఆ మాటకు వస్తే వెంకట్రావేమిటి — ఏ మగవాడూ సహించలేడు!"

"ఏమంటుందేమిటి?"

"ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు బాగానే శాస్తి చేస్తున్నావ్ — అదే నీ స్థానంలో విశ్వం వుంటే ఎప్పటికీ అలా చేసుండేవాడు కాదు — అతను చెప్పినట్లు పెళ్లి చేసుకొనే ప్రేమించాల్సింది!— అని"

"మైగాడ్! "

"నిజంగా వెంకట్రావు ఎంత ఉన్నతమైన మనిషి కాకపోతే — ఆమెను క్షమించగలడు! ఆఖరికి నన్ను వచ్చి నచ్చచెప్పమన్నాడు ఆమె భ్రమని తొలగించమన్నాడు . కాని, నేను వెళ్ళలేదు. అలా వెళ్లటంవల్ల జరిగే లాభం

కన్న నష్టం ఎక్కువుందని చెప్పాను. ఆమె మూర్ఖత్వానికి జాలిపడి క్రమ క్రమంగా మంచిగా మార్చాలేకాని ఇలా మూడో మనిషి జోక్యం కల్పించుకోవటం మంచిది కాదన్నాను నేను రావటంవల్ల ఆమె మరింత మొండి కెత్తడమే జరుగుతుందని చెప్పాను. ఆమె కింకా ప్రేమంటే ఏమిటో తెలియదని — మానసికంగా పెరిగిననాడు కాని జీవితపు విలువలు తెలియవని — అందుకు అతన్నే సహనంతో కృషి చేయమని చెప్పి పంపించాను. కాని, ఒకవేళ అతనిస్థానంలో మరెవ్వరయినా ఉండుంటే ఆమె బ్రతుకేమయి ఉండేది! సంగీత అంటున్న మాటే నిజమయివుంటే వాళ్ళ జీవితాలేమయి ఉండేవి! ..''

ప్రకాశం దీర్ఘాలోచనతో విశ్వం వైపు చూస్తూండి పోయాడు

''నే నెంత నిజం చెప్తున్నా—ఆమె చెప్పిన అబద్ధాన్ని నమ్మటానికే వెంకట్రావు మనస్సు మొగ్గు చూపింది ఆ మాట అతను చెప్పకనే చెప్పాడు అందుకనే నే నిందాకా అన్నాను అబద్ధానికున్న అవసరం నిజానికి లేదని అంత తెల్సిన మగవాడే అలాంటి స్థితిలో ఉన్నాడంటే ఇంక ఏమీ తెలియని ఆడదాని విషయం చెప్పనక్కరలేదు తియ్యని అబద్ధాలు అరడజను అవలీలగా ఆడినా ఆడది భరిస్తుంది కాని చేదునిజం ఒక్కటి కూడా అరాయించుకోలేదు మీ ఆఫీసులో లేడీ టైపిస్టు ఇంటికి కాఫీకి వెళ్ళానని చెప్పేకన్న తనకో నైలక్సు చీర తీసుకుందామని బజారు వెంట తెగ తిరిగానని ఓ కోత కొయ్యి గంట ఆలశ్యంగా వచ్చినాసరే—అసలా చీర లేక పోయినా సరే నిన్ను క్షమించేస్తుంది మీ ఆవిడ ''

ప్రకాశం నవ్వకుండా ఉండలేకపోయాడు

''ఒరేయ్ నిజం చెప్పవద్దన్నాను కదాని ఇప్పుడు నే చెప్పేవన్నీ అబద్ధాలనుకునేవు సుమా! మన మధ్య జరుగుతున్నవన్నీ మాత్రం సెంట్ పెర్సెంట్ ఫేక్ట్సు''

''సరే, నీ నిజాల చిట్టా కట్టిపెట్టి ఇప్పుడీ గండం గడిచేదెలాగో చెప్పు''

''చెప్పానుగా ఓ చక్కని అబద్ధాన్ని ఆశ్రయించమని!''

''అంటే ?''

''జరిగిందాన్ని జరగలేదని చెప్పటమే! బోధపడలేదా ? నువ్వావేళ చెప్పిందంతా అందమైన అబద్ధమని ... పరిహాసానికని సునంద పాత్ర కల్పించానని చెప్పు ఆ తర్వాత మన జానకిరాంగారి సునంద ఉందిగా! అదేరా! అయిదేళ్ల బొట్టిది దాన్ని రేపు తీసుకువెళ్లి చూపించు. తనకు చెప్పిందీ సునందే అని

జీవించు ప్రేమకై

మల్లెలాగ తెల్లగా
మంచులాగ చల్లగా
వుండాలి నీ మనసు
వుంటేనే అది సొగసు

పాటకడవ జీవితం
చేసుకో ప్రభావితం
మనసు తెల్ల కాగితం
రాసుకో సుభాషితం

స్నేహం అది మధురం
ద్వేషం మరి గరళం
గరళం అది మరిగి మరిగి
మధురంగా మారి పోతే
మేక నడుచు పులి ప్రక్కనే
శాంతి వెలయు ఈ లెక్కన

మనిషి బ్రతుకు చిత్రమైతే
సంస్కారం చట్టమైతే
శోభించును సువాసనల
పూయించును సుహాసినుల

మనిషి బ్రతుకు మూన్నాళ్ళు
అందు బలం ఎన్నాళ్ళు?
బలముందని, ధనముందని
చెలరేగిన మనిషి కొరకు
తావు లేదు చరిత్రలో
విలువ లేదు ధరిత్రిలో

పలికే ప్రతి గుండెలోన
ప్రేమనేది గంటయితే
మ్రోగాలి గణ గణ గణ
ద్వేషానికి జనగణమన

—యస్.కాశీవిశ్వనాథం.

చెప్పు. ఇంక ఆ తర్వాత రాధ ముఖం చూడు నీకు కవిత్వం పుట్టుకు రాకపోతే నన్నడుగు. నిన్ను మంచం దిగనిస్తే ఒట్టు .''

''ఛ! పోరా . '' సిగ్గుగా అన్నాడు ప్రకాశం.

''నిజంరా! ఈ వేళే ఎక్స్పెరిమెంట్ ప్రారంభించు. రేపు సునందని తీసుకువెళ్ళి చూపించు ఎల్లుండి మా యింటికి రాధా సమేతుడివై మరీ వస్తావని కాగితం మీద రాసిస్తా . . '' అంటూ జేబులు తడుముకున్నట్లు నటించాడు విశ్వం

''సరే, నీ మాటెందుకు కాదనాలి!''

''విష్ యు గుడ్‌లక్!''

* * *

రెండోనాడు సాయంత్రం సరిగ్గా ఆరుగంటలకి విశ్వం వాళ్లింటికి రాధతో సహా వచ్చాడు ప్రకాశం

పార్వతి వాళ్లను పరమానందంతో ఆహ్వానించింది కళకళలాడుతున్న రాధని తన చేతుల్లోకి తీసుకుంది

ఆ సమయానికి జనకిరాంగారి సునంద కూడ అక్కడేఉంది—పార్వతి వాళ్ల చంటి పిల్లాడితో ఆడుకుంటూ ఒళ్లోకి తీసుకున్న తమ పిల్లాడి మీద కన్న సునంద మీద రాధ దృష్టి నిలవటం పార్వతికి ఆశ్చర్యం కల్గించక పోలేదు అంతలోనే విశ్వం అతిథి మర్యాదల విషయం గుర్తుచేయటంతో ఆసంగతే మర్చి పోయింది!

నూతన వధూవరుల్ని దృష్టిలో పెట్టుకొని విశ్వం తన పెళ్లినాటి కబుర్లు చెపుతూ పార్వతి నేదో ఆటలు పట్టిస్తున్నాడు క్రొత్త పెళ్లికూతురు పాత వధూవరుల ముచ్చట్లు వింటూ ముసిముసిగా నవ్వుకుంటోంది

ప్రకాశం ఆమెవైపే తదేకంగా చూస్తూ కూర్చుండిపోయాడు

అతని కళ్ళల్లో నీళ్ళు నిల్చి ఉండటం ఆడవాళ్ళెవరూ గుర్తించలేదు!

క్రొత్త సంసారం చిక్కుల్లో పడకుండా అతనికి దారి చూపినందుకు కృతజ్ఞతగానా ? లేక భార్యని వంచన చేస్తున్నందుకు బాధ పడుతున్నాడా ? .

ఎందుకో విశ్వానికి అర్థంకాలేదు!

మగవాళ్ళ గుండెల్లో మండుతున్న నెగళ్ళు గురించి తెలియని ప్రియ భార్యలు కన్నుల నిండా వెన్నెల నింపుకొని వాళ్ళ మనస్సులపై పన్నీరు చిలకరిస్తూనే ఉన్నారు!

'వరకట్నంపిశాచాల దురంతాల కోరలలో అన్నెం పున్నెం ఎరుగని ఆడబ్రతుకు బలియేనా?'

ఇదేదో ఆడబతుకో,'వరకట్నమో'సినిమాలో నేపథ్య గీతంగా ధ్వనిస్తోంది 'బలి' కావడానికి సిద్ధపడి తేనేకదా—బలి వేసేది? ! వ్యక్తిత్వం పెంచుకుని ఆడపిల్లలా మాత్రం ఎదురు తిరగ లేరా? 'కట్నం అడిగిన వాడిని కట్టుకోము' అని !

హెచ్ ఎస్ వి పత్తికొండ

ప్రేమ పవిత్రం పెళ్ళిపవిత్రం ఏది నిజమైన బంధం ?

ప్రేమకీ పెళ్ళికీ—పెళ్ళికీ పవిత్రతకీ మధ్య యీ బంధం సంకెళ్ళుగా మారిపోతూంది మభ్య పెడుతూంది నైతిక విలువలన్నీ ఒక్క స్త్రీలకే అంటకట్టబడడంతో నేడు వివాహ సంస్థ పునాదుల లోంచి సడలిపోతుందిఅంటే—అబద్ధం కాదు.

టి పి సి. నగరి

నిజమైన విద్యార్థి యొక్క ప్రధాన లక్షణం ఏమిటి?

సవినయంగా విజ్ఞాన సముపార్జనే ముఖ్యంగా వుండడం తరువాతనే మిగిలిన సరదాలు చదువు కునే రోజుల్లో చేసిన అశ్రద్ధ తరువాత వారి జీవితాల మీద దెబ్బతీస్తుందని తెలుసుకోలేరు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

టి. ఆర్ ఎస్ ఆర్ గుంటూరు

మీకు మీ జాతి అభిమానం మోతాదుకు మించి వుంది తగ్గించుకుందుకు ప్రయత్నించ రాదా?

ఇంకా నయం! స్వజాతి మీద అభిమానం వున్నందుకు సంతోషించాలి మీరు.

వి ఎమ్ ఆర్ విశాఖపట్నం

మగవాళ్లేదో రచనలు చేసి ఆడవాళ్ల పేర్లపై పత్రికలకు పంపిస్తున్నారని లెగవుమరుమంటు న్నారు రామలక్ష్మిగారు , మీ కేసూ అంతేనా?

నాకేసూ అదే అయితే 'దొంగను తేలుకుట్టి నట్టు నోరుమూసుకు వూరుకోనా మధుసూధన రావుగారూ , అయినా యిప్పుడిప్పుడే అనుకుం టున్నా కీర్తి దాహంవాళ్ళనలాపట్టి పీడిస్తుంటే— వాళ్ళకి లేని సిగ్గు నాకెందుకని !

ఇంతవరకు మీరు సాధించినది ఏమిటి?

ఏం లేదు

మీకు జీవితం నేర్పనదేమిటి?

కష్టసుఖాల్లో ఒక్కలా ఉండకల్గడం డబ్బుతో స్నేహితులని, అంతస్తుని కొలవకపోవడం ఎందు కంటే "ధనలక్ష్మి" ఎంత చంచెల స్వభావం కలదో చూపిన దాన్ని కనుక

టి జి ఎస్ నిర్మల్


ఒలిగి అత్తవారింటికి, చెడి చెల్లెలింటికి వెళ్ల కూడదంటారెందుకు ?

మరి రెండు వడ్డిస్తారు అత్తవారింట! 'నా కొంప తీయడానికి వచ్చావా?' అంటుంది చెల్లి. అందుకు అలా అంటారు

ఎమ్ వి హెచ్ జె నరసరావుపేట

బి ఎస్‌సి చదువుతూ మానేశాను ఏ కొంచెం చదివినా తల నొప్పి రావడం జరగడం వల్ల

చూడు చిట్టి తల్లి తల నొప్పి కుదర్చడానికి డాక్టర్లున్నారు చదువు నువ్వే చదువుకోవాలి. బుద్ధిగా చెప్పు చేయించుకుని డిగ్రీ తెచ్చుకో అదీ నేటి స్త్రీకి కాస్తైనా గౌరవాన్ని దన్నుని యిచ్చేది



మీ బిడ్డకు 3 నెలలు నిండాయా?
3 నెలలు నిండిన మీ బిడ్డలను
కేవలం పాలతో్టే సరిపెట్టేయకండి;
వాళ్ళకి బలమైన రక్తం కోసం,
ఐరన్‌తో నిండిన శక్తినిచ్చే (ఘన)
ఆహారం అవసరం—అని
డాక్టర్‌లు అంటున్నారు:
ఫారెక్స్‌ను ఇవ్వండి.
ఇది ఐరన్‌తో నిండినదే
కాక, శక్తినిచ్చే (ఘన)
ఆహారం కూడా!
ఒక్క ఫారెక్స్ మాత్రమే
మీ బిడ్డ పెరుగుదలను బట్టి,
అవసరమైన ఆహార పదార్థాలను
బిడ్డకు అందివ్వడంలో మీకు
తోడ్పడుతుంది.
పెరుగుతూన్న మీ బిడ్డకి ఫారెక్స్
ఏమేమి యిస్తుందో చూడండి
Glaxo
FAREX
Baby's first solid food for all round growth
ఫారెక్స్
3 నెలలు దాటినప్పటినుంచి సంపూర్ణమైన పెరుగుదలకు
మీ బిడ్డయొక్క మొట్టమొదటి ఘన ఆహారం
గ్లాక్సో
CMGF-46-234 TEL

వారఫలం

మహేష్

13–2–1976 శుక్రవారం మొదలు
19–2–1976 గురువారం వరకు

మేషం— స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది వృత్తిలో ఆదాయం బాగుంటుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది అనవసరమైన సందేహాలు కలుగుతాయి.ఎవరితోను వాద ప్రతివాదాలుతగవు స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృషభం:— వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు మీకార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధినిసాధిస్తారు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిధునం — రావలసిన డబ్బు అందుతుంది వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలు ఫలించగలవు అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి బంధువులకు సహాయం చేస్తారు

కర్కాటకం —మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది ఇతరులతో కలసి చేసే వ్యాపారాలులాభిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది సంతోషకరమైన సమాచారం అందుతుంది

సింహం :— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలుబాగుంటాయి ప్రయాణాలు ఫలించగలవు స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అధిక వ్యయం జరుగుతుంది

కన్య — సాహసిక వ్యవహారాలు బాగుంటాయి మిత్రుల సహాయం లభిస్తుంది వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు ప్రయాసకు గురి కావలసి వస్తుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

తుల:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి రావలసిన డబ్బు అందుతుంది వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు దైవ కార్యాలు నెరవేరతాయి

వృశ్చికం — ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి నూతన విషయాలను తెల్సుకొంటారు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి ప్రయాణాలు బాగుంటాయి మీ ప్రయత్నాలుఫలిస్తాయి స్త్రీలకు—ఆరోగ్యంబాగుంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

ధనుస్సు — వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి రావలసిన డబ్బు అందగలదు అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు —కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది బంధుమిత్రులను కల్సుకొంటారు

మకరం — మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి రావలసిన డబ్బు అందుతుంది వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం — వ్యాపారంలో సాటివారి పోటీపెరుగుతుంది ఎవరితోను మాట పట్టింపులు తగవు వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి దైవకార్యాలు నెరవేరతాయి

మీనం .— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది ఇతరుల నిమిత్తం ప్రయాసకు గురి కాగలరు నూతన వ్యవహారాలు లాభిస్తాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది.ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది ●

రాలిన ముత్యాలు

........శ్రీ సోమసుందర్........

ప్రతిభావంతుని కవితా హృదయం
ఒక మహోత్తుంగ తరంగం
దాని మ్రోల సకలచరాచర
నిమ్నోన్నతాలూ అహం వీడిన
అవనతాలు !


మీరు పెట్టే ఖర్చుకు మించిన విలువను పొందండి
MONSIEUR
RAMSON
DAVARIN
DAVANJOY
ది దావణగెరె కాటన్ మిల్స్ లిమిటెడ్
దావణగెరె, కర్ణాటక

సీరియల్

మనుగడలో మలుపులు

జీడిగుంట రామచంద్రమూర్తి

12

(గత సంచిక తరువాయి)

అక్కడున్న ఘూర్కాకి, తన పేరు తెలియచేసే ఓ చీటీ యిచ్చి, ఆమె అనుమతికోసం ఎదురు చూస్తున్నాడు సూర్యం రెండు నిముషాల్లో తిరిగి వచ్చిన ఘూర్కా—లోపలకు వెళ్ళవచ్చునన్న అనుమతి తెలపడంతో — ఆ గదిలోకి అడుగు పెట్టాడు సూర్యం

అది ఓ మాదిరి విశాలంగా వున్న గది కొంచెం లాగివున్న 'కర్టెన్' వెనుక ఖరీదైన 'ఫోమ్ బెడ్' వుంది 'టీపాయ్' చుట్టూ నాలుగు 'పేము' కుర్చీలూ — టీపాయ్ మీద అస్తవ్యస్తంగా వున్న పేకముక్కలూ — అడుగున కాస్తంత మిగిలిన కాఫీ గ్లాసులు రెండూ — కొన్ని ఇంగ్లీషు పత్రికలూ — 'ఫిలింఫేర్' లోంచి బయటకు కన్పిస్తున్న 'ఇన్‌లాండు కవరూ — ఆ పక్కనే ఒక 'టేప్ రికార్డరూ' — దానిమీద చిన్న 'పాకెట్‌సైజు' ట్రాన్సిస్టరూ — వంకీకి ఖరీదైన ఆడవాళ్ల దుస్తులూ!

అంతలోనే డోర్ తెరచుకుని వచ్చిన యువతి— తన వృత్తిని చెప్పవచ్చేటట్టున్న 'డ్రస్'లో వుంది టర్కీటవలుతో ముఖం తుడుచుకుంటూంది!

మర్యాదగా 'విష్'చేశాడు సూర్యం

"ప్లీజ్ బీ సీటెడ్" అంది

సూర్యం కూర్చున్నాడు ఆమె అద్దంముందు నిలబడి — వడిగా జుత్తుని దువ్వుకుని — చేతులో మొఖాన వున్న పవుడర్ని సరిచేసుకుని — తనకు ఎదురుగావచ్చి కూర్చుంది

దూరంగా చూసినంత వయసు ఆమెలో కన్పించలేదు అట్టే వయసేంకాదు అందంగా కన్పించాలన్న ఆతృత లేదు

అయినా అంత గొప్ప అందమైన యువతి కాబట్టే, ఆ నగరంలో ఆమె పేరు తెలియని సొసైటీ వ్యక్తి లేడు

"హోప్ అయామ్ నాట్ డిస్టర్బింగ్ యూ!"

"నాటెటాల్!" కొంచెం తలవంచి "యూ మే స్పీకిన్ తెలుగూ" అన్నది ఆమె

"అర్థంచేసుకోగలరా?" కొంచెం ఆశ్చర్యంగా అడిగాడు

"ఆహ! అర్థమవుతుంది! నేను తెలుగులో మాట్లాడగలననికూడా మీ కిపుడు తెలిసేవుంటుంది బైదిబై — నా పేరు యామిని! ఏదైనా పత్రికకు ఇంటర్వ్యూ చేయటానికి వచ్చారా?" ఎన్నడూ చూడని ముఖాన్ని చూస్తున్నట్టు పరిశీలనగా అంది

"లేదండీ! మీకా భయం అక్కర్లేదు! మీ పేరు విన్నాను మగవాళ్ళను ఆకర్షించటానికి మీరేం అస్త్రాలు ఉపయోగిస్తారో చూడాలని వచ్చాను" ఆమెవైపే చూస్తూ అన్నాడు

అర్థంకాక చిరాగ్గా చూసింది యామిని!

ఆమెతో అలా అనవసరంగా మాట్లాడటం కంటే, అసలు విషయం సూటిగా చెబితేనే బాగుంటుందని — తన కోటు జేబులోకి చెయ్యి పోనిచ్చి ఆమె చూపుల్ని గమనిస్తూ — ఓ జత నోట్లకట్టని 'టీపాయ్' మీద పెట్టాడు

అలా అతన్నీ, నోట్ల కట్టల్నీ మార్చి మార్చి చూస్తూ పగలబడి నవ్వింది యామిని

"ఏవిటీ నవ్వుతున్నారు?"

"ఈ లోకంలో మానవులు రెండింటిని చూపించే 'హాండ్సప్' అంటారు! ఒకటి రివాల్వరూ — రెండు, నోట్లకట్టలూ! ఎటొచ్చీ ఒకటి అవతలివాళ్ల ప్రాణాలనుతీస్తే మరొకటి అవసరమైన బ్రతుక్కి ఉపయోగపడుతుంది ఏవంటారూ?"

"నేను వెల కడుతున్నది నీ బ్రతుకు విలువని!" సూటిగా చూస్తూ అన్నాడు

"అయితే మీరు కట్టిన వెలా, విలువా, నాకున్నదాన్లో నయాపైసావంతు! మీకేమైనా పైకం కావాలంటే అడగండి యిస్తాను!" నిర్లక్ష్యంగా అంది యామిని

"మిస్ యామినీ! డోన్ట్ టేక్ దిస్ ఈజీ" ఆవేశంగా అన్నాడు సూర్యం

"పైకంతో నా వళ్ళు కొనుక్కోవాలని వచ్చిన మైడియర్ సూర్యప్రకాశరావ్! ప్లీజ్ గెటవుట్!" నోట్లకట్టలు తీసి అతనివైపు విసిరేసింది

నిర్విణ్ణుడయ్యాడు సూర్యం

"అయామ్ సో సారీ! నేనందుకు రాలేదు"

"మరెందుకు దయచేసినట్టు?"

"నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి!"

"ఇంకానయం! కాఫీకూడా తెప్పించమన్నారు కాదు త్వరగా తెముల్చండి! నాకు ప్రోగ్రాం వుంది"

"కూర్చోండి!" కటువుగా కనుబొమలు ముడేస్తూ అన్నాడు సూర్యం

ఆ అదలింపుకి యామిని కొంచెం ఖంగారు పడింది అతని మాంత్రికమైన చూపు ఆమెను కూర్చుండబెట్టింది

ఓ దీర్ఘమైన నిట్టూర్పు తర్వాత సూర్యం అన్నాడు—

"నీకు శ్రీపతి తెలుసు!"

సూర్యాన్ని ఆపాదమస్తకం పరిశీలించి, సమాధానం చెప్పింది యామిని — "అవును! అతని 'అటెండెన్స్' లేకుండా ఈ హోటల్లో 'కాబరా' నడవదు"

"ఈ 'కాబరా' ఒక్కటేకాదు— నువ్వూ నడవలేనని ఒప్పుకో!" సూర్యం అలా అంటే, ఆశ్చర్యంగా చూసింది యామిని

"అవును మిస్ యామినీ!" అటూ యిటూ హుందాగా తిరుగుతూ అన్నాడు సూర్యం — "శ్రీపతిని నీ చేజిక్కించుకుని, నాతో మాట్లాడినంత నిశ్చింతగా కాలం వెళ్లదీస్తున్నావు"

"ఒహో! అలాగా?" వెటకారంగా అంది

సూర్యం మరింత లాలనగా అన్నాడు — "కాదు మిస్ యామినీ! ప్లీజ్! నన్ను అర్థంచేసుకో! ఈ దేశంలో భర్తని దూరంచేసుకున్న భార్య ఎంత నరక మనుభవిస్తుందో నీకు తెలియదు! గుణానికీ ధనానికీ, ఏవీ లోటులేని ఓ అమాయకురాలు, తన భర్తను, నీనుంచి కాపాడుకోలేకపోతే — యిక ఆమె జీవితానికీ — నరకానికీ తేడా ఏముంటుందీ?" అని చెప్పటం ఆపి ఆమెవైపు చూశాడు

"శ్రీపతి మేలు యింతగా కోరే మీరు వారి కేమవుతారో తెలుసుకోవచ్చునా?" అడిగింది

"శ్రీపతికి ఏవీ కాను! కానీ శ్రీపతి భార్య, మా మావయ్య కూతురు'

జరిగిన కథ 7 : తన చిన్ననాడే తమతో సంబంధం తెంపుకున్న మేనమావ వెంకట్రామయ్య ఇంటికి వెళ్తాడు సూర్యం వెంకట్రామయ్య భార్య వర్ధనమ్మ కూతురు రాధ తన తల్లి బ్రతికుండగానే తన పెళ్లాంగా ముద్ర వేయించుకున్న రాధ ఎలా వుంటుందో తెలీకపోయినా ప్రాణప్రదంగా ప్రేమిస్తాడు సూర్యం రాధని తనకిచ్చి పెళ్లి చేయటం వెంకట్రామయ్య కిష్టంలేదని తెలిసిన సూర్యం ఆ వూరి నుంచి వచ్చేస్తాడు కమతగాడైన తనను ఆదిశేషయ్య అల్లుడిగా చేసుకోవటం, భార్య శాంత మరణం, వెంకట్రామయ్య ప్రవర్తన, తనను ఆదుకున్న రాజారాంగారు అందరూ గుర్తుకొస్తారు శేషగిరికి రాధను సూర్యాని కిమ్మని అడగవచ్చిన శేషగిరిని అవమానిస్తాడు వెంకట్రామయ్య పరిస్థితులతో రాజీపడి ఉద్యోగంలో చేరాలనుకున్న సూర్యం రాజారాంగారి దగ్గరకు హైద్రాబాద్ వెళ్తాడు రాధకు ఎండోమెంట్స్‌లో పని చేస్తున్న శ్రీపతితో వివాహమైందని తెలిసి బాధ పడ్తాడు సూర్యం రాజారాంగారి కూతురు సుగుణకు కుంటితనం రాజారాంగారి సాయంతో వుద్యోగం సంపాదించుకున్న సూర్యం సుగుణపట్ల శ్రద్ధ చూపుతాడు శ్రీపతి దుర్వ్యసనాలతో తన ఆస్తిని తగలెయ్యడమే కాక రాధను రాచిరంపాన పెడుతున్నాడని వాపోయిన వెంకట్రామయ్యకి తాను శ్రీపతిని మార్చి రాధ కాపురం సరిచేస్తానని చెప్పి ఓదారుస్తాడు సూర్యం

''అలాగా ?'' ఏదో అర్థమైనట్టు అంది యామిని

''అయితే ఆమెను మీరే పెళ్లి చేసుకునివుంటే ఇవాళ మీకీ అవస్థ తప్పివుండేదేమో !''

''ఈ అవస్థనుంచి నేను తప్పించుకోవటం గురించి కాదు నేను చెబుతున్నది — తోటి ఆడదానిగా శ్రీపతి భార్య అవస్థను అర్థంచేసుకొమ్మంటున్నాను ''

''తాళికట్టిన మొగుడ్ని కొంగున ముడి కట్టుకోవటం చేతకాక — పరాయివాళ్లకు పడి ఏడవటం మూర్ఖత్వం !''

''యామినీ !'' గట్టిగా అరిచాడు సూర్యం ఆ అరుపుకు యామినికూడా కొంచెం బెదరకపోలేదు

''పరిస్థితులను అర్థంచేసుకోకుండా, ఎదుటి మనుషుల్ని తేలిగ్గా అంచనావేయటం కూడా మూర్ఖత్వమే అవుతుంది '' అన్నాడు సూర్యం

''చూడండి సూర్యప్రకాశరావుగారూ ! యవ్వనంలో వున్నంతసేపూ — వయస్సుకూ, సొగసుకూ విలువకడతారు మా బ్రతుకు మేం బ్రతకాలంటే శ్రీపతిలాంటి వారిని ఆకట్టుకోవాలి ! అయినా శ్రీపతిగారి భార్యను మీరు చాలా అభిమానిస్తున్నారనుకుంటాను '' యామిని మాటల్లో మళ్లీ వ్యంగ్యమే ధ్వనించింది

''ఇప్పుడు అభిమానించటమేకాదు యామినీ ! ఒకప్పుడు ఆరాధించానుకూడా !''

''అంతటి భక్తి అన్నమాట !''

తన మనసులోని ఆవేదనను, యామిని అంత చులకనగా తీసుకోవటం సూర్యం భరించలేక పోయాడు కాని అవసరం తనది ! ఆమెకు నచ్చ చెప్పటం తన విధి !

''నిజం యామినీ ! రాధ పుట్టినప్పుడే నాకు పెళ్ళాం పుట్టిందన్నారు పెద్దవాళ్లమధ్య మాటా మాటా వచ్చి, మా కుటుంబాలు విడిపోయినా — చిన్ననాటి మాట మాత్రం నా మనసులో నిలచి పోయింది వయసుతోపాటు పెరిగి పెద్దదయింది ''


''పిల్లల బ్రతుకులు ఎండినా పండినా అందుకు కారణం పెద్దవాళ్లే నంటాను మాట పట్టింపులూ మూఢనమ్మకాలూ అంటూ ప్రాకులాడే పెద్దలకు మీలాంటి యువకులు బుద్ధిచెప్పటం సంస్కారమే అనిపించుకుంటుంది '' అంది యామిని సూర్యంవైపు పరిశీలనగా చూస్తూ

''నిజమే ! అందుకే నేను ఒకసారి సిరిపురం



యువతరం

సపోటా గింజలమీద, ఆవగింజలమీద బొమ్మలు గీయటం గేదెల అప్పారావుకి చిన్నప్పట్నుంచీ అలవాటు వో మంత్రిగారి బొమ్మ ఆవగింజ మీద వేసి యిచ్చాడు 24 సం॥ల యీ యువకుడు డ్రాయింగ్ పరీక్షలు ప్యాసయినాడు స్వగ్రామం కైకలూరు తాలూకా ఆల్లూరు గ్రామం సపోటా గింజలమీద రంగులలో గాంధీగారి జీవిత చరిత్రని బొమ్మలు వేయటం అప్పారావు జీవిత



ధ్యేయం ఇతను సపోటా గింజల మీద తైలవర్ణ చిత్రాలు గీసి, వాటిని ఉంగరాలలో బిగించగల నేర్పరి అలాంటిదో చిన్న కుటీర పరిశ్రమ ఎందుకు పెట్టుకున్నాడుకాదో తెలీదుగాని — వోసారి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీగారి బొమ్మవేసి ఆ సపోటా గింజని ఢిల్లీకి ఆమె పేర పంపాడు సరళ స్వభావుడు మితభాషి రైతుబిడ్డ చిన్నప్పుడు సపోటా తోటలలో ఆడుతూ పెరిగాడు వాటినే తన చిత్రకళకి యివాళ కాన్వాస్‌గా వాడుకుంటున్నాడు సపోటా గింజలు తొందరగా కుళ్ళిపోడం పుచ్చిపోడం జరుగదు కనుక వాటినే ప్రధానంగా ఎంచుకుంటున్నాడు తప్ప — మరే గింజలమీదైనా బొమ్మలు వేయగలడు ★★★

మనుగడలో మలుపులు

వెళ్ళాను ఒకప్పుడు నేను ఎత్తుకొని ఆడించిన రాధను మళ్లీ నా అంత ఎత్తు ఎదిగిన తర్వాత చూశాను కానీ ఎదగని మా మామయ్య మనను రక్తసంబంధానికీ—ఆస్తిపాస్తులకూ విలువకట్టింది '' నిట్టూర్చాడు సూర్యం

''నిజమే సూర్యప్రకాశరావుగారూ! అవసరాలు పెరుగుతున్నకొద్దీ — అనుబంధాలకూ, ఆత్మీయతలకూ — అర్థాలు మారిపోతున్నాయి '' ఎటో ఆలోచిస్తూ అంది యామిని

''మా మావయ్యకున్న అవసరమల్లా 'అర్థ'మే! కేవలం — తనో డబ్బు మనిషి అంతే!'' అలా అంటూంటే అతని మాటల్లో మరేవో అర్థాలు వెతకటానికి ప్రయత్నించింది యామిని

కానీ సూర్యం వెంటనే మరేమీ మాట్లాడక పోవటంతో తనే అడిగింది మళ్లీ — ''మీ మావయ్యగారి పేరేమిటీ ?'' అని

''వెంకట్రామయ్య ! ప్రస్తుతం యిక్కడే వున్నాడు ఒక్కగానొక్క కూతురు, రాధ కాపురం యిలా అయిపోయినందుకు కళ్లుపోయేలా ఏడుస్తున్నాడు నీకు తండ్రిలాంటివాడు ఆయన కన్నీళ్లను తుడిచి రాధ కాపురాన్ని నిలబెట్టగలిగితే — నీకు ఆజన్మాంతం ఋణపడివుంటాడు ఏమంటావ్ యామినీ ?''

అంతవరకూ ఎటువైపో చూస్తున్న యామిని వెంటనే బదులు చెప్పలేదు ఆ తర్వాత ఒక నిర్ణయానికి వచ్చినదానిలా లేచి, నిలబడింది టీపాయ్‌మీద వున్న నోట్ల కట్టను తీసి సూర్యం చేతిలో పెట్టింది

''రేపటినుంచీ శ్రీపతి ఈ గడప త్రొక్కడు! ఈ యామినిని పలుకరించడు ! మీరిక వెళ్లవచ్చు'' లంటూ గబగబా అక్కడినుంచి లోపలకు వెళ్లిపోయింది యామిని

ఆమె వెళ్లినవైపే శూన్యంలోకి రెండు నిముషాలు చూసిన సూర్యం — వీధిలోకి వచ్చి 'బస్‌స్టాప్' వైపు నడిచాడు

* * *

తన మంచంమీద పడుకుని బాధగా కళ్లు మూసుకుంది యామిని పరువు మెత్తగావున్నా ముళ్లలాంటి ఆలోచనలు మనసుకు గుచ్చుకుంటున్నాయ్ ఎందుకో అనుకోకుండా — తన జ్ఞాపకాలు గతంలోకి మళ్లాయి అలా ఆలోచిస్తున్న యామినికి చీకటిపడినా దీపం వేసుకోవాలని అనిపించలేదు

అంతలో ఒక్కసారిగా ఆ గదిలో కాంతి పరచుకోవటంతో కళ్లు విప్పి చూసింది యామిని ఎదురుగా శ్రీపతి కనిపించాడు అతని కళ్లు ఎర్రగా వున్నాయి

''వచ్చేశాను డియర్ ! యివాళ అటో యిటో తేల్చేయాలి ! '' తడబడుతున్న అతని మాటలు ముద్దగా వున్నాయి తూలుతున్న అడుగులతో వచ్చి మంచంమీద కూర్చున్నాడు

యామిని లేచి నిలబడింది

''చూడు యామినీ! నిన్ను నేను ఎంత ప్రేమిస్తున్నానో నీకు తెలీదు నీ సరదాలు తీర్చటం కోసం— ఒకప్పుడు దేవుడి సొమ్ముకూడా దొంగిలించి పాపాన్ని మూటకట్టుకున్నాను కల్పతరువులా ఆదుకుని, కావల్సినప్పుడల్లా డబ్బు తెచ్చియిస్తుందని — రాధను పెళ్లి చేసుకున్నాను ఎందుకూ ? ఆఁ ? ఎందుకనీ ? నీకోసం! నువ్ ఎప్పటికయినా కనికరించకపోతావా అని — వేలకు వేలు గుమ్మరించాను!'' శ్రీపతి మాట్లాడుతూనేవున్నాడు

''అంతమాత్రంచేత కట్టుకున్న భార్యకు అన్యాయం చెయ్యాలని లేదుగా ?'' అన్నది యామిని

''అన్యాయం ఎందుకు చేస్తానూ ? కాపురం చేస్తున్నానుగా ! కానీ, అమాయకంగా కనిపించే రాధలాంటి ఆడదానికంటే ఛలాకీగా కవ్వించే నీలాంటి అందగత్తెలంటేనే నాకిష్టం ! ఇన్నాళ్లూ కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటున్నావ్ ! ఇవాళ నిన్ను ఒదిలేది లేదు'' అంటూ లేచి, తూలి పడబోతూనే యామిని చెయ్యి పట్టుకున్నాడు

యామిని విదిలించుకోబోయింది ఆమె నడుం వెనుక చెయ్యివేసి బలంగా తన గుండెలమీదకు లాక్కున్నాడు

అనుకోని ఈ హఠాత్సంఘటనకు ఏమి చెయ్యాలో తోచని యామిని — శ్రీపతి చెంప ఛెళ్లుమనిపించింది ఆ దెబ్బకు శ్రీపతి మత్తు సగం జారిపోయింది

ఇన్నేళ్లూ — తనను యిష్టమొచ్చినట్టు ఉపయోగించుకుని, చివరకు అలా అవమానపరచినందుకు శ్రీపతి చకితుడయిపోయాడు 'ఆమెపై ఎలా పగ తీర్చుకోవాలా ?' అని అనుకుంటూండగానే—అక్కడున్న ఒక 'స్విచ్' నొక్కింది యామిని

మరుక్షణంలో అక్కడ ఘూర్కా ప్రత్యక్షమయ్యాడు

''ఇతన్ని బయటకు గెంటేయ్ ! మళ్లీ యీ గడప తొక్కనీయకు '' అని ఆదేశించింది

మత్తు పూర్తిగా విడిపోయిన శ్రీపతి— ''ఇప్పుడు కాకపోయినా రేపు నీ అంతం చూడక పోను '' అని పళ్లు కొరుకుతూ బయటకు వెళ్లిపోయాడు ! !

13

''జయంతి ! ఇదెలా సాధ్యం ? '' కన్నీళ్లు వత్తుకుంటూ అన్నాడు శేఖర్

''ఊరుకో బావా !'' — నునులేత బెండకాయల్లాంటి వేళ్లతో, చెక్కిళ్ళమీద ముత్యాల్లా జారుతున్న కన్నీటిని తుడుస్తూ అంది

''కాదు జయంతీ ! ఇన్నాళ్ళుగా నా మనసు తెలిసున్న నువ్ ఈ విషయం దాస్తావని ఎన్నడూ అనుకోలేదు ''—కట్టలు త్రెంచుకుంటున్న దుఃఖాన్ని ఆపుకుంటూ పాడిపాడిగా అన్నాడు శేఖర్ ''ఛీయా ! నిన్ను దేవుడు కూడా క్షమించడు ''

''అందుకే బావా ! నీకంటే ముందుగానే వెళ్లిపోతున్నాను'' అంటూ అసహాయంగా అతని చేతుల్లో వాలిపోయింది ఆమె తలను పట్టుకుని అందినచోటల్లా చుంబిస్తున్న అతని హృదయం బ్రద్దలయినంత పనయింది

ఏదో చప్పుడయితే ఉలిక్కిపడి పుస్తకం మూసేసింది రాధ ! 'కాలింగ్ బెల్' కోసం ఎదురు చూసింది కానీ వినిపించలేదు ! మళ్లీ పుస్తకం తీసి, ఆపేసిన పేజీ కోసం వెతుకుతూ — కథ గురించి ఆలోచిస్తోంది రాధ 'ఎంత తీయటి కలగా వ్రాసిందీ రచయిత్రి ? కాపరమంటే ఇంత తీయగా ఊహించుకున్న రచయిత్రికి పెళ్ళయిందో లేదోనని— మొదటి పేజీ చూసింది ''ఊహుఁ'' కాలేదు ! అయితే ఇది అనుభవం కాదన్నమాట !' ప్చ్ పాపం 'ఎంత అమాయకురాలో' నని వాపోయింది

ఈసారి 'కాలింగ్ బెల్' మ్రోగింది ఇంత త్వరగా తన భర్త వచ్చాడేమో' అన్న సంతోషంతో— ఒక్క గంతులో వాకిలిని చేరుకుంది

తలుపు తీయగానే చొరవగా వచ్చిన వ్యక్తి శ్రీపతి కాదు !

''వారు లేరు !'' — తొట్రుపాటుతో అంది

''ఉన్నారు !'' —

''కాదు!'' అతని చూపులకు బెదిరిపోతోందిరాధ

''ఇంకా ఇంటికి రాలేదు ''

''ఒహో అదా ? క్షేమంగా ఎక్కడ వున్నాడో నాకు తెలుసు ! తెలిసే ఇలా వచ్చాను ''

(28వ పేజీ చూడండి)

వెలను పరిశీలించండి.
గుణమును పరీక్షించండి.

పాయింట్

అతి నాణ్యమైన బట్టల సబ్బుపొడి



<u>వెల పట్టి</u>

పన్నులు చోటునుంచి చోటుకి వ్యత్యాసం ఉండుగనుక ప్యాక్ మీద చూపబడిన వెలకు పన్నులను చేర్చలేదు. హైదరాబాద్‌లో అమ్ముడు వెలలను (పన్నులు చేర్చి) ఈ క్రింద ఇవ్వబడినవి—శ్రేష్ఠమైన సబ్బు పొడిలతో పోల్చగల పాయింట్ అప్పటికీ తక్కువ ధర గలది.

పాయింట్	750 గ్రాం	550 గ్రాం	200 gm
ప్యాక్ వెల (పన్నులు లేక)	8 90	6 80	2.63
మీరు ఆఖరుగా ఈయవలసిన వెల (పన్నులు చేర్చి)	9 33	7 13	2.76

గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరి,
బెంగుళూరువారి ఒక శ్రేష్ఠమైన ఉత్పత్తి

సినిమా విశేషాలు



స్టూడియో ప్రారంభించిన రాష్ట్రపతి ఫక్రుద్దీన్, వారి సతీమణి; ముఖ్యమంత్రి వెంగళరావు, మంత్రి రంగారెడ్డి, ప్రభృతులు లోపలికి గొనిరాబడుతున్న దృశ్యం.

జనవరి 14న హైదరాబాద్‌లో అక్కినేని నాగేశ్వరరావు నిర్మించిన "అన్నపూర్ణ స్టూడియో ప్రారంభోత్సవం జరిగినప్పుడు ఫొటోగ్రాఫర్ శ్రీధర్ తీసిన ఫొటోలను యిక్కడ వివరాలతో యిస్తున్నాను

శారద యింట వివాహం

ఈ మధ్య శారద ఒక ఆహ్వాన పత్రికను పంపించింది తన యింట పెండ్లి అని అందులో వుంది

ఊర్వశి యింట జరిగిన వివాహానికి అప్తులు ఆత్మీయులు మాత్రమే వచ్చారు

సరిగ్గా ఉదయం పది గంటలా యిరవై ఆరు నిమిషాలకు మంగళ వాద్యములు మార్మ్రోగాయి పురోహితులు పెండ్లి మంత్రాలు చదివారు

పెండ్లికుమార్తె రాధ మెడలో పెండ్లి కుమారుడు కృష్ణుడు మంగళ సూత్రాన్ని కట్టాడు పెండ్లికి వచ్చిన పెద్దలందరూ నూతన దంపతులను ఆశీర్వదించారు పెండ్లికి వచ్చిన వాళ్లందరూ షడ్రసోపేతమైన విందు నారగించారు

ఇంతకీ వధూవరులు ఎవరో చెప్పాలిగా "రాధా కృష్ణులే" విగ్రహాల పెళ్లి అన్నమాట.

నాలుగు భాషల తార !

ప్రస్తుతం తను నాలుగు భాషల్లో నటిస్తున్న నిజాన్ని శారద చెప్పింది.

"తెలుగులో "నటసామ్రాట్"తో రెండు చిత్రాలు, తమిళంలో ముత్తు రామన్‌తో రెండు చిత్రాలు, మలయాళభాషలో ఆరుచిత్రాలు, హిందీలో సంజీవ్‌కుమార్‌తో ఒకటి" అని తెలియచేసింది.

అమెరికాలో జరుగనున్న చిత్ర ప్రదర్శన వుత్సవంలో శారద పాల్గొనబోతున్న నిజాన్ని, ఆమె చూపించిన రికార్డ్సు ధృవపరిచాయి.

ఉదయలక్ష్మి పిక్చర్స్‌వారి వర్ణచిత్రం, శర్మగారి 'శిలానికి శిక్ష' చిత్రాల్లో శారద విశిష్టమయిన పాత్రలను పోషిస్తున్నది.

మహిళా రాజ్యంలో శారదకు వున్న స్థానం మరొకరికి వున్నదా అంటె... సరయిన జవాబు దొరకదు.

రవిశంకర్ ఎక్స్‌ప్రెస్ !

ఈ సంస్థకు పై సునీల్ చవుదరి అధినేత ఈయన నిర్మించిన మొదటి చిత్రం మేనకోడలు రెండవ చిత్రం బలిపీఠం'

సంక్రాంతి పర్వదినాన భాగ్యనగరంలో అన్నపూర్ణా స్టుడియోస్ అవతరించింది భారత రాష్ట్రపతి ఒక స్టుడియోను ఓపెన్ చెయ్యడానికి రావడం అపూర్వమైన విషయం

అక్కినేనిగారిని గ్రీట్ చెయ్యడానికి వచ్చిన వాళ్లలో రవిశంకర్ అధినేత ఒకరు

ఎన్ టి ఆర్ ఏ ఎన్ ఆర్ శివాజీలు పాల్గొన్న గొప్ప సన్నివేశం చిత్రంలో శివాజీ లేరు



15న అంగీకారం !

జనవరి 15న, సునీల్ చవుదరి "న సామ్రాట్"ను తన చిత్రంలో పని చెయ్య కోరారు. అక్కినేని అంగీకరించారు.

సునీల్ నిర్మించబోయే వర్ణ చిత్రానికి దా దర్శకుడు. అక్కినేని... దాసరి కలిసే మొద చిత్రం కూడా యిదేనేమో !

అల్లుడు వచ్చాడు

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ హైదరాబాద్ సా స్టుడియోలో నిర్మించిన పదునాల్గవ చిత్రా అల్లుడు వచ్చాడు' అని పేరు పెట్టారు

ఈ చిత్రానికి భమిడిపాటి కధను, గణేష్పా మాటలను రాశారు చిత్రానువాదం, దర్శకత్వ ప్రత్యగాత్మ నిర్వహించారు

చలపతిరావు సంగీతం

ఎన్నో మంచి పాటలకు కారణకర్త అయి తాతినేని చలపతిరావు అల్లుడు వచ్చాడు' చిత్రంలో విజయ విహారం చేసిన నిజాన్ని నా చెవు లారా విన్నాను

నిర్మాత ఎ వి సుబ్బారావుగారు పాటలు విని ఎంచారు అన్నీ బావున్నాయి అని అభినందించాను

రేడియో గాయకుడుగా రామకృష్ణ నటించ, జయసుధ ప్రభ రాజబాబు, నాగభూషణం కృష్ణకుమారి, అల్లు రామలింగయ్య, జాన్సీ ముఖ్య పాత్రలను పోషించారు నవయుగ విడుదల

గత పదమూడు వత్సరాలుగా పి. ఎ. పి. అధినేత హైద్రాబాద్‌లో చిత్ర నిర్మాణం గావిస్తున్నారు.

అత్తవారిల్లు !

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ తలపెట్టిన పదహారవ చిత్రానికి "అత్తవారిల్లు" అని పేరు పెట్టినట్లు, దర్శకుడు ప్రత్యగాత్మ చెప్పారు. కథను ప్రత్యగాత్మ గారి సతీమణి సత్యవతి రాశారు.

ఒకే సంస్థకు గురు శిష్యులు

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించే చిత్రాలను గురు శిష్యులు డైరెక్ట్ చెయ్యడం ఆనవాయితీగా వస్తున్నది నిజమేగా

నటసామ్రాట్ ' నాగేశ్వరరావు నటిస్తున్న వర్ణ చిత్రానికి తాతినేని రామారావు, అత్తవారిల్లు, చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకులు

ప్రత్యగాత్మ రామారావుకు గురువు



జయసుధ సుపర్బ్


శ్రీ అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజెస్ నిర్మించిన "జ్యోతి" చిత్రం, నాయికగా నటించిన జయసుధకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిపెడుతుంది.

నవరస భరితమయిన 'జ్యోతి' పాత్రను "నభూతో నభవిష్యతి"గా జయసుధ పోషించింది.

జయసుధ ఎలా చేసింది అని 'జ్యోతి' చిత్రం చూచిన విమర్శకులను అడిగాడు. "షి యీజ్ సింప్లీ సుపర్బ్" అన్నారు.

క్రాంతికుమార్ నిర్మించిన "జ్యోతి" చిత్రానికి చక్రవర్తి సంగీతం, సత్యానంద్ సంభాషణం, విన్సెంట్ ఛాయాగ్రహణం పెద్దగా సహకరించాయి.

గుమ్మడి, మురళీమోహన్ పాత్రల్లో భిన్నత్వం కనిపిస్తుంది. ముఖ్య పాత్రలను సత్యనారాయణ, రావుగోపాలరావు, గిరిబాబు, కృష్ణకుమారి, శుభ, జయలక్ష్మి పోషించారు.



శోభన్ సుధల హనీమూ [redacted]

'హీ—మాన్'తో గ్లామర్ [redacted]
హనీమూన్ ఎన్‌జాయ్‌చేసివచ్చింది [redacted]
ప్రకృతి రమణీయత క [redacted]
అరకులోయ, విశాఖపట్నం మున్న [redacted]
శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌వారి [redacted]
వర్ణ చిత్రం షూటింగు జన [redacted]
నుంచి, ఫిబ్రవరి రెండు వ [redacted]
పదకొండు రీళ్లు పూర్తయిం [redacted]
తాతినేని రామారావు దర్శకుడు. [redacted]
చిత్రంలోని మూడు పా [redacted]
అరకులోయ సమీపాన జరిగి [redacted]
జయసుధలు పాల్గొన్నారు. ఈ [redacted]
పాత్రలను సత్యనారాయణ, ర [redacted]
మోహన్, రావు గోపాలరావు, జయ [redacted]
పోషిస్తున్నారు. లక్ష్మి ఫిలింస్ విడుదల.

పెళ్లాడే బొమ్మ

ఊర్వశి మూవీస్ నిర్మిస్తున్న "పెళ్లాడే బొమ్మ" చిత్రం దాదాపు పూర్తయింది. జి. ఆనంద మోహన్ సమర్పించు ఈ చిత్రానికి ప్రభాకరరెడ్డి, వెంకట్రామయ్యచౌదరి నిర్మాతలు.

"పెళ్లాడే బొమ్మ" చిత్ర నాయిక భారతిని ముగ్గురు ఆశించారు. ఆమె ప్రేమించినది విష్ణువర్ధన్నయితే, ఆమెను రంగనాథ్, గిరిబాబు ఆశించారు. ఆమె ఎవ్వరికీ దక్కకుండా దైవ సాన్నిధ్యం చేరుకుందిగాబట్టే "పెళ్లాడే బొమ్మ" కాగలిగింది.

ఈ చిత్రంలో ఆనందమోహన్, గోకిన రామారావు, రాజశ్రీ ముఖ్య పాత్రలను పోషించ, పద్మనాభం, నాగభూషణం, అల్లురామలింగయ్య, ప్రభాకరరెడ్డి ప్రాముఖ్యత వున్న పాత్రల్లో అగుపిస్తారు.

కథలో కొత్తదనం వున్న యీ చిత్రానికి సత్యం సంగీతాన్ని, కన్నప్ప ఛాయను, దేవేంద్ర రచన్ను నిర్వహించారు. దర్శకుడు చక్రవర్తికి కీర్తిని తేగలదీ చిత్రం.

జయభేరి ఆర్ట్ పిక్చర్స్ !

1976 లో వెలసిన నూతన చిత్ర నిర్మాణ సంస్థ జయభేరి ఆర్ట్ పిక్చర్స్. ఈ సంస్థకు మాగంటి వెంకటేశ్వరరావు, అన్నెంగి నాగేశ్వరరావు అధినేతలు.

రెండు జంటలు !

పి. లక్ష్మీదీపక్ దర్శకత్వం నిర్వహిస్తున్న జయభేరి ఆర్ట్ పిక్చర్స్ వారి తొలి చిత్రంలో

****** తారల తోరణం ******

షూటింగ్ ప్రారంభానికి వచ్చిన కొందరు తారలు
[redacted] రాజసులోచన,
[redacted] ంతం ******

[redacted] నడుస్తుంది అని,
[redacted] చిత్రానికి జె. వి.
[redacted] ఛాయాగ్రహణాన్ని

[redacted] బా, గిరిబాబు

[redacted] రళీమోహన్ —
[redacted] కి నటిస్తున్నారు.
[redacted] గణం పోషించగల
[redacted] తానికి అజ్ఞాతంగా
[redacted] గిరిబాబు చెప్పాడు.

[redacted] తలు

[redacted] ంద్వారా వెండితెర
[redacted] ం ఇప్పుడు దున్న
[redacted] కూడా పోషిస్తున్న
[redacted] ర్నను.
[redacted] పొట్నుడు, ప్రేక
[redacted] స్తున్న పాత్రలకు,
[redacted] నాటకాదు... ...

[redacted] యికథ, పెళ్లాడే బొమ్మ, రాము...సోము, జ్యోతి, నల్లరేగడ, పెళ్లికాని తండ్రి, ఆస్తికోసం, దేవుడున్నాడు...జాగ్రత్త, ఇల్లు—వాకిలి, వింతయిల్లు—సంతగోల" చిత్రాల లోని పాత్రలకు వున్న వ్యత్యాసాన్ని ప్రేక్షకులు గ్రహించగలరు.

'పెద్దన్నయ్య'లో సంగీత, జగ్గయ్య





'మనుషులంతా ఒక్కటే'లో రామారావు



'ప్రేమ మందిరం'లో విజయలలిత, శ్రీధర్

సినిమా

రెడ్డిగారి రచనా రమణీయత

యుగళగీతాలు రాయడంలో అద్వితీయుడు అని ప్రశంసింపబడిన డాక్టర్. నారాయణరెడ్డిగారు ఇప్పుడు అపూర్వమైన పాటలను సృష్టిస్తున్నారు.

గతఏడు చివరివెలంతా రెడ్డిగారు రాసిన పాటలు యిరవై దాటుంటాయి. వాటిలో నే విన్నవి కొన్ని. అవి పాఠకులకు తెల్పుతున్నాను.

1. రాజేశ్వరీ చిత్రావారి "మహాత్ముడు" చిత్రానికి గాను రాసిన పాట.

   "చందమామ వీణయపైన
   తెలి వెన్నెల తీగలపైన
   కరిగే కలలే స్వరాలుగా,
   పాడనా"

2. అరుణా ఆర్ట్ పిక్చర్స్‌వారి "ముద్దబంతిపువ్వు" చిత్రానికిగాను రచించిన పాట.

   "వలచే ప్రతి మనిషికీ మరిచే
   మనసుండాలి, అది
   మరువలేని మనసైతే
   మట్టి ముద్దగా మార్చాలి"

'కక్ష — శిక్ష'లో ఒక దృశ్యం



3. శ్రీ లక్ష్మీనారాయణ ఎంటర్ ప్రైజస్‌వారి "నా పేరే భగవాన్" చిత్రంలోని పాట.

   "మన్నించుమో ప్రియా
   మరుమల్లె వన్నెగా వుంటే
   చిరునవ్వు చేదుగా వుంటే
   ఆ తప్పు నాది కాదంటే"

4. హేరంభ చిత్రమందిర్‌వారి "మాంగల్యానికి మరో ముడి" చిత్రం కోసం రాసిన పాట.

   "ఈ తీగ పలికినా
   నా గొంతు కలిపినా
   ఉదయించే ఆ గీతం నీ కోసం"

5. ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి "తూర్పు — పడమర" చిత్రం కోసం రాసిన పాట.

   "స్వరములు ఏడైనా రాగాలెన్నో
   హృదయం ఒకటైనా భావాలెన్నో
   అడుగులు రెండైనా నాట్యాలెన్నో
   అక్షరాలు కొన్నైనా కావ్యాలెన్నో"

పై నుదహరించిన అయిదు పాటలను 'పంచ రత్నాలు'అని రాయడానికిగర్వపడుతున్నది విశేషాంకం.

"పంచరత్నాలు" అనబడే పై అయిదు పాటలు పదేపదే పాడుకునే విధంగా ఆ చిత్ర సంగీత దర్శకులు ట్యూన్ చేశారు. 'మహాత్ముడు' చిత్రానికి చలపతిరావు, 'ముద్దబంతి పువ్వు' చిత్రానికి రమేష్ నాయుడు, 'నాపేరే భగవాన్' చిత్రానికి చక్రవర్తి, "మాంగల్యానికి మరోముడి" చిత్రానికి మహదేవన్, "తూర్పు—పడమర" చిత్రానికి రమేష్ నాయుడు సంగీత దర్శకులు.

— శ్రీనివాస్

'ఇద్దరూ ఇద్దరే'లో మంజుల →



డాక్టర్ సలహాలు

యన్. ఆర్. ఆర్. — చిక్కిమంపులురు

నా వయస్సు 29 సం.లు. వివాహమై 3 సం.లు అయినది. కాని పిల్లలు కలుగలేదు.

★ వివాహమయి 3 సం.లు దాటితే దంపతు లిద్దరూ పరీక్ష చేయించుకోవటం అవసరమే! అనవసరంగా స్త్రీలను మాత్రం పరీక్షలకు లోను చేయటం, పురుషులు వీలయినంతవరకూ తప్పించుకోచూడటం (పరీక్షించుకోవటానికి) మన సమాజంలో వున్న సనాతనాచారం! పిల్లలు కలుగక పోతే "స్త్రీ" మాత్రమే కారణమని అనుకొని ఆమెను అవహేళనకు గురిచేయటం అన్యాయం.

మీరిద్దరూ వైద్యులు వద్ద క్రమంగా వారు చెప్పిన విధానంగా పరీక్ష చేయించుకొంటే పిల్లలు కలిగే అవకాశం వున్నది.

కె. జి. ఆర్. — రామవరం

మా చెల్లెలు వయస్సు 10 సం.లు. 4 సం.ల క్రితం టైఫాయిడ్ జ్వరం వచ్చి — కాలు వాచింది. వయస్సు వచ్చినకొద్దీ తగ్గుతుందనుకొన్నాము. దీనికి మీ సలహా చెప్పండి!

★ 4 సం.ల క్రితం వచ్చిన రోగం "టైఫాయిడ్" కాదని నా నమ్మకం. ఎందుకంటే కాలువాపుదీనివలనఅయితే4 సం.ల పాటు వుండదు.

"ఫైలేరియా" వలన అయివుంటుందేమో, రక్త పరీక్ష మొ. వాటివల్ల నిర్ధారణ చేసుకొని, తగిన మందులు వాడిచూడండి. తగ్గకపోతే తర్వాత తెలియజేయండి.

వి. వి. కె. — తాడిపత్రి

నా వయస్సు 26 సం.లు. నాకు 1 సం. క్రితం వెన్నెముకకు టి. బి. వచ్చినది. మందులు వాడుచున్నాను. నయమయినది. నాకు ఇంతవరకూ సంతానము కల్గలేదు. సంతానము కల్గితే ఆ సంతానానికి టి. బి. వచ్చే అవకాశము వున్నదా?

★ తల్లికి క్షయరోగం ఉన్నంత మాత్రాన పిల్లలకి, అందులోనూ పుట్టబోయేవారికి వస్తుందని ఎక్కడా నిరూపింపబడని విషయం. శాస్త్రరీత్యా — ఎక్కడా, ఏ వైద్య శాస్త్రంలోను, తెలియజేయని విషయాన్ని గురించి ఆలోచించటం వృధా మానసిక వ్యధ మాత్రం అవుతుంది. ఈ విషయంలో మీరు ఆదుర్దాపడవలసిన అవసరం ఏమాత్రమూ లేదు!

ఎస్. ఎస్. — మాజీపీడు

నా వయస్సు 16 సం.లు. క్రిందటి సంవత్సరము సైకిలుమీద నుండి పడుటవలన ఎడమకాలు విరిగినది. ఇప్పుడు కాలు బాగయినది. సైకిలు తొక్కవచ్చునా? తొక్కితే పాదము వాస్తున్నది. యిది ఎందువలన?

★ ఎముక విరిగిన '6' వారాలకల్లా పిన్న వయస్సువారిలో అతుక్కుపోతాయి. కాని, ఆ భాగానికి కొన్ని నెలలపాటు ఏ విధమైన శ్రమా, లేక ఒత్తిడీ తగలనివ్వటం మంచిదికాదు.

దాదాపు 6 నెలలు జాగ్రత్తగా వుండి తర్వాత మామూలుగా ఏ పని అయినా చేస్తే ప్రమాదం లేదు. ఏదయినా, ఒకసారి విరిగిన భాగం, ఎంత బాగా అతుక్కొన్నా, విరిగిన భాగం ప్రకృతి విరుద్ధమే కాబట్టి జాగ్రత్తగా వుండటం మంచిది కదా!

ఎం. ఆర్. — రూర్కెలా

'కలర్ బ్లైండ్‌నెస్' ఎలా వస్తుంది? దీనికి ఏమైనా నివారణ వున్నదా?

★ కంటి గ్రుడ్డులోని, పైనుంచి క్రింది వరుసక్రమంలో ఆఖరు పొర అయిన "రెటీనా" అనే ప్రతిబింబ గ్రాహక పొరలో కొన్ని రసాయనిక మార్పులు ప్రకృతిసిద్ధంగా పుట్టినప్పటినుంచిగానీ, తర్వాత కాలంలో ఏ వయస్సులోనైనా గానీ కొన్ని శారీరక రోగాల మూలంగా గానీ కొన్ని ముఖ్య పోషక పదార్థాల లోపంవల్ల గానీ, ఈ ప్రతిబింబ గ్రాహక పొరలో రసాయనిక మార్పులు చెందటంవల్ల ఈ రోగం ఏర్పడుతుంది. దీనికి నివారణ ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయించవలసిన విషయం. నివారణ ఉన్నదీ లేనిదీ పై విషయాల దృష్ట్యా, పరీక్షచేసి నిర్ణయిస్తే గాని తెలియదని మీకే అర్థమయి వుంటుందనుకొంటాను.

— డా॥ కె. వెంకటేశ్వరరావు

''ఎందుకూ ?'' అమాయకంగా అడిగింది

''శ్రీపతి ఏమి అందుకోడానికి వెళ్లాడో – వి ఇక్కడ నేను పొందేటందుకు !'' –

''అంటే ?''

''నా భార్య అమాయకురాలని శ్రీపతి అంటే ఏమిటో అనుకున్నాను నిజంగా ఎంత మంచి అందమైన అమాయకురాలివీ ? నిన్ను చూస్తూంటే ఉన్నపళాన ముద్దెట్టుకోవాలని ఉంది'' – తటాల్న రాధ చెయ్యి పట్టుకున్నాడు

''ఛీ! ఫో! వదులు'' – విదిలించుకుంది

''రాధలు చాలా తెలివిగా వుంటారనీ – కావాలని అమాయకంగా, అలా కన్పిస్తారనీ నాకు తెలుసు! ఆనాడు నిన్ను 'పారిస్ హోట'ల్లో చూసినప్పట్నించీ వద్దామనుకుంటున్నాను చాలా ఆలస్యం చేశాను కదూ! నీ పేరుకు తగిన అమాయకత్వం నటించావ్ చాల్లేకానీ – ఇక నీ తెలివి చూపించు! మంచి ముద్దులాంటి బహుమతీ ఇస్తాను'' – అతని మాటలు వెగటుగా వున్నాయి

''నాన్నా! నాన్నా! ఏమండీ ?'' – భయంగా వెనక్కి నడుస్తూ – లేని మనుషుల సహాయం కోసం అరుస్తోంది

''అదిగో! 'దట్స్ గుడ్!' ఇంట్లో ఎవరో ఉన్నారని అరచి కాదు నీ తెలివి ప్రదర్శించాల్సింది! నా ఒళ్లో వాలి, వెచ్చని కౌగిలివ్వటంలో చూపించాలి! కమ్ మై డియర్ ''

రాధకు ఏం చేయాలో తోచటంలేదు! వళ్లంతా చెమటలు పోస్తున్నాయి అందుబాటులో ఉన్నది తీసుకుని విసరివెయ్యబోతే, అతనే ఒక్క వూపులో తన దగ్గరగా వచ్చి, దాన్ని తన్నేశాడు అదే ఉద్వేగంలో తన నడుం చుట్టూ చేతులు బిగించి – బలవంతాన దగ్గరకు లాక్కున్నాడు రాధకు ఒక్కసారిగా సారా వాసన గుప్పుమంది! ఏడుపు వస్తోంది వింత ధైర్యాన్ని పుంజుకుని – అందుబాటులో వున్న అతని భుజంమీద బలంగా కరచింది

మనుగడలో మలుపులు

(22వ పేజీ తరువాయి)

దాంతో అతను మరింతగా రెచ్చిపోయాడు ఆమెను బలంగా ఎత్తి, సోఫాలోకి విసిరేశాడు ఆ విసురులో ఆమె తల గోడకు తగిలి బాధతో విలవిల్లాడిపోయింది తన వంటిమీద దుస్తులు జారుతున్నాయి తనమీద వింత బరువు పెనుగులాడుతూంటే – తను నిస్సహాయంగా అరుస్తూ – తప్పించుకోవాలని శతవిధాల ప్రయత్నిస్తోంది తన నరాలు పట్లు తప్పుతున్నాయి కళ్ళు చీకట్లు క్రమ్ముతున్నాయి

* * *

యామినితో తాను మాట్లాడి వచ్చిన విషయం రాధకు చెప్పాలని వచ్చిన సూర్యం తలుపు తట్టి తట్టి అలసిపోయాడు ఏదో కీడు శంకించి కిటికీ 'షట్టర్స్' లోంచి చూశాడు అక్కడ జరుగుతున్న పాశవిక దృశ్యం చూసి నిశ్చేష్టుడయ్యాడు

కిటికీ అద్దాలు పగులగొట్టి లోపలకు వెళ్లటానికి ఎక్కువ ఆలోచించలేదు సూర్యం రాధను వివస్త్ర చేస్తున్నవాడిని కాళ్ళు పట్టుకలాగి వెల్లకిలా వేశాడు హఠాత్తుగా తానూహించని విషయం జరగగానే, తన్ను తాను రక్షించుకోవటానికి, సూర్యం మీద కలియబడ్డాడు సూర్యం మరింత విజృంభించాడు

* * *

శ్రీపతి మనసు చిందరవందరగా అయింది తాగిన మైకమంతా దిగిపోయింది ఆ తెలివిలో యామిని అలా ఎందుకు చేసిందా అని ఆలోచించాలనిపించలేదు యామిని అంతం చూస్తానని – పళ్ళు కొరుకుతూ – వడివడిగా అంగలు వేస్తూ రోడ్డుమీదకు వచ్చి ఆటోరిక్షా ఎక్కాడు

ఇంటిదగ్గర దిగి – అలవాటుగా 'బెల్' నొక్కాడు కానీ తలుపు తెరచుకునే ఉండటం చూసి ఆశ్చర్యపోయాడు ఆత్రుతగా లోపలకు వచ్చాడు

అక్కడి పరిసరాలూ, వాతావరణమూ, భీభత్సంగా వుంటే మరింత ఆశ్చర్యమేసింది రాధ ఎక్కడుందోనన్న ఆత్రుతతో వెతుకుతూంటే మధ్య గదిలోంచి బయటకు వస్తున్న సూర్యం కనిపించాడు

గదిలోకి చూశాడు శ్రీపతి మంచంమీదనున్న రాధకు, ప్రక్కనే వున్న డాక్టరు ఇంజక్షన్ ఇస్తుంటే – ఖంగారు పడ్డాడు

''ఏమైంది ? నా రాధకు ఏమయిందీ ?'' – డాక్టర్ని అడిగాడు శ్రీపతి

సూర్యం, శ్రీపతిని అరవవద్దని సైగ చేస్తూ – మేడమీదకు తీసుకెళ్లాడు

''ఏమయిందీ ? నా రాధకు ఏమయిందీ అని అడుగుతున్నాను'' కోపంగా అరిచాడు శ్రీపతి

''రాధకు ఏమిటయిందీ అని అడుగుతున్నావా శ్రీపతీ ? ఏమైతేనే నీ కెందుకూ ?''

''షటప్! షి ఈజ్ మై వైఫ్'' –

''అందుకే అంటున్నాను, నీ భార్యకి నువ్వెంత రక్షణా ఆదరణా చూపిస్తున్నదీ తెలిసుండే అడుగుతున్నాను! రాధకు 'ఏం కాలేదూ ?' అని అడిగి చూడు – జవాబు చెప్తాను''

''అంటె ?'' ఆశ్చర్యపోయాడు శ్రీపతి

''నీ సొఫిస్టికేటెడ్ 'సర్కిల్'లోని ఓ మిత్ర రత్నం రాధని పలకరించాలని వచ్చాడు'' – తాపీగా అన్నాడు సూర్యం

''అందులో తప్పేముంది ?''

''పలకరించినా – మంచి చెడ్డలు విచారించి 'షేక్‌హ్యాండ్' ఇచ్చినా తప్పులేదు కానీ – 'శ్రీపతి భార్య మీరేనా' అని అడిగి మరీ సుఖం ఇమ్మన్నాడు''

''సూర్యం! మాటలు జాగర్తగా రానీయ్! నా స్నేహితులెవరూ –'' అని శ్రీపతి అంటూంటే –

''ఒప్పుకోని స్నేహితుని భార్యని 'రేప్' చేయకుండా వదలరు! అంతేగా నువ్ చెప్పదలచుకున్నది!'' మధ్యలోనే త్రుంచుతూ అన్నాడు సూర్యం

''షటప్!'' – చెయ్యెత్తాడు శ్రీపతి

ఎత్తిన చేతిని పొదివిపట్టుకుని – ''నువ్వెత్తవలసిన చెయ్యి నామీద కాదు'' అంటూ ప్రక్క గదిలోకి బంబరా లాక్కుపోయి – ''పౌరుషముంటే వీడి ముందు'' అన్నాడు సూర్యం చేతులు కట్టేసి పడివున్న వ్యక్తిని చూసి శ్రీపతి పెద్దగా అరిచాడు

''జాన్సన్!!''

''నో సన్ ఆఫ్ బిచ్'' అని చేత్తో పొడి జుట్టు పట్టుకుని కుదిపాడు సూర్యం


శ్రీపతి పేట్రేగిపోయాడు తను ఏం తిడుతున్నాడో తెలియకుండా జాన్సన్ మీదకు ఎగబడ్డాడు

సూర్యం అతన్ని వారిస్తూ –

''పోలీసులే ఆ పని చేస్తారు! అయినా ప్రథమ చికిత్స నేను చేశాన్లే! అవతల డాక్టరుగారు ఎదురు చూస్తుంటారు క్రిందకు వెడదాం పద!'' – సూర్యం జాన్సన్ వున్న గది తలుపులు మళ్లీ వేసేసి – శ్రీపతిని క్రిందకు లాక్కొచ్చాడు

రాధకు చేయవలసిన ఉపచారాన్ని గురించి, క్లుప్తంగా చెప్పి డాక్టరు వెళ్లిపోయాడు

కుర్చీలో తల పట్టుకుని కూర్చున్న శ్రీపతి,





'బంగారు మనిషి'లో ఎన్. టి. ఆర్., లక్ష్మి

డాక్టర్ సలహాలు

పి. కె. ఆర్. – నెల్లూరు

'బ్రెస్ట్ కాన్సర్' లక్షణాలు ఏమిటి ? ఈ వ్యాధి ఎందుకు వస్తుంది ?

★ ఈ రోగానికి, నిరూపింపబడిన కారణం అంటూ ఏదీ యింతవరకు తెలియదు.

''కేన్సర్'' అనే దాన్ని వ్యావహారికంగా ''పుట్ట కురుపు'' అని అంటారు. ''పుట్ట'' అనే దానికి అర్థం అందరికీ తెలిసినదేగా! ఈ పదంవల్ల మనం తెలుసుకోవలసింది, నానాటికీ వృద్ధిచెందుతూ, పెద్దగా పెరిగిపోవటం అనేది ముఖ్యమైంది.

ఇలా స్త్రీలలో రొమ్ములలో యేర్పడే పుట్ట కురుపుని 'బ్రెస్ట్ కేన్సర్' అంటారు. నానాటికీ, అది పెరుగుతూ వుండాలంటే స్థలం అవసరంకదా! అదే ''వాపు.'' వాచినట్లు వుందంటేనే దాని చుట్టుప్రక్కల వున్న భాగాలకు వత్తిడి కలిగిస్తుందని, దానివల్ల ''నెప్పి'' కలుగుతుందనీ తేలికగా చెప్పవచ్చుగా! పెరుగుతూపోవటం అనేది ఒక హద్దుమీరి స్థలం సరిపోకపోతే ఆ చోటునుంచి క్రిందికి, ప్రక్కలకు, మీదికి విస్తరించటం తద్వారా ఈ రోగ జీవాంశాలు రక్తం, లింఫ్ ద్రవాలలో కలసి, శరీరంలో యితర భాగాలకు విస్తరించడం ఆయా చోట్ల ఈ పుట్టలు యేర్పడటం ఈ రోగ లక్షణాలు.

పి. కె. ఆర్. – వైజాగ్

నాకు 'మెన్సెస్' అంటే ఇష్టములేదు. కనీసం 3 సం.ల వరకైనా మెన్సెస్ అవకుండా మార్గము వున్నదా ?

★ ప్రకృతిసిద్ధంగా స్త్రీ సహజమైనదానిని యిష్టంలేనంత మాత్రాన యెంతకాలం రాకుండా చూసుకోగలరు. ఆధునిక వైద్యావిధానంలో మూడు సం.లే ఖర్మ – యెన్ని సం.ల వరకైనా రాకుండా ఆపవచ్చును. కానీ ప్రకృతికి వ్యతిరేకంగా చేసిన ప్రతిచర్యకు, ప్రతీకారచర్య తప్పక వుంటుందనే విషయాన్ని మాత్రం గమనించవలసి వుంటుంది.

ఆధునికంగా ప్రస్తుతం వాడబడుతున్న ''మాత్రలు'' కూడా 21 రోజులు మాత్రమే వాడాలని, తర్వాత ఒక వారంలోగా మెన్సెస్ (ఋతు క్రమం) తప్పక వస్తుందనీ – తెలుసుకోవడం చాలా ముఖ్యం! అసలు రాకుండా శస్త్రచికిత్స ద్వారా మాత్రమే సాధ్యం!!

ఆర్. ఎన్. గుంతకల్లు

నా వయసు 17 –సంవత్సరములు. నేను తెల్లగా వుంటాను. కాని నా మెడ, మోచేతులు, నడుము నల్లగాను మిగతా భాగాలలోని చర్మం తెల్లగాను వున్నది. దానికి కారణ మేమిటి ? నేను రక్త పరీక్ష చేయించుకోవలెనా?

★ ఎంతటి తెలుపు (ఫేర్ కాంప్లెక్షన్) రంగుగల చర్మం ఉన్నవారైనా, వాతావరణ ప్రభావానికి లోనవటం సర్వసాధారణమైనదీ, తప్పించుకోలేనటువంటిదీ అయిన విషయం.

మీరు నల్లగా అయినట్లు వ్రాసిన భాగాలను పరిశీలిస్తే, అవి సూర్యరశ్మి ఎక్కువగా తగిలే భాగాలని, నడుమువద్ద – 'పరికిణీలు' లేక 'లంగాలు' గట్టిగా బిగించి కట్టుకోవటంవల్ల – నిరంతరం రాపిడికి లోనై ఏర్పడిన నల్లరంగుమాత్రమే అని తెలుస్తుంది. ఈ భాగాలతో పోల్చిచూస్తే మిగిలిన భాగాలు మరింత తెల్లగా కనబడతాయని వేరే చెప్పనక్కరలేదుగా! ఆ భాగాలలోని చర్మం తెల్లగానే ఉండటానికి ఆ భాగాలు వస్త్రాలతో సదా మూయబడి వుండటమే కారణం !!

టి. ఎస్. – హైదరాబాద్

కొన్ని నెలలుగా నాకు నా●క పూస్తున్నది. అప్పుడప్పుడూ నంజుపొక్కులుగూడా వస్తున్నాయి. పటిక, గ్లిసరిన్ వాడినా ఫలితము కన్పించలేదు. ఈ విధముగా ఎందుకు వస్తుంది ? తగ్గవలెనంటే ఏమి చెయ్యాలి ?

★ నాలుకమీద తరచు పుండ్లు (అల్సర్) ఏర్పడటం అనేది ఆహారంలో ''రిబోఫ్లేవిన్'' అనే విటమిన్ బి–2 అనే పదార్థం లోపించటంవల్లగాని, ఒకవేళ ఆహారంలో సమృద్ధిగా వున్నా శరీరం దానిని సరిగా లోనికి సంగ్రహింపలేకపోవటంవల్లగాని ఏర్పడతాయి.

ఆహారంలో లోపం రావటం – బియ్యాన్ని 2, 3 సార్లు ''పాలిష్'' చేసినతర్వాత గాని –వాడక పోవడం అన్నిటికన్నా ముఖ్య కారణం! దంపుడు బియ్యంలో యీ 'బి–2' విటమిన్ యెక్కువగా వుంటుంది. అలాగే అన్నం వండే సమయంలో వార్చబడే ''గంజి''లో యీ పదార్థం యెక్కువగా వుంటుంది. నిరంతరంగా యీ ''పుండ్లు'' పోవాలంటే పైన తెలిపినవాటిని సరిదిద్దటం, కామంచి ఆకు రసం, నగ్గబియ్యం జావ, కొబ్బరిపాలు, నానవేసిన శెనగలు వాడటం మంచిది.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

ముఖం కడుక్కునేసరికి చాలా హాయిగా ఉన్నది చల్లటి గాలి పీలుస్తూ, నెమ్మదిగా అడుగులేస్తూ బషీర్‌బాగ్ చౌరస్తావరకు వచ్చాను పుస్తకాలు కొనాలనే ఐడియా నిజంగా లేదు కాబట్టి ఏం చేయాలో తోచలేదు

కరెంటు పోయింది కాబోలు, ఎదురుగా సెంటర్‌లో నిలబడి పోలీస్ ట్రాఫిక్ సిగ్నల్స్ యిస్తున్నాడు ఒక పిచ్చివాడు చేతులూపుతూ అరుస్తున్నాడు కార్నర్‌లో రెయిల్స్‌మీద కూర్చున్నాను, హైదరాబాద్ నుంచి టాంక్‌బండ్ షికారుకు పోయే జంటల్ని చూస్తూ

నిజానికి వచ్చే, పోయే రక రకాల వాహనాలను, వాహనాలలో అందంగా కనిపించే 'కలర్స్'ను, కరెంటు పోయినప్పుడు హైదరాబాద్ నుంచి సికిందరాబాద్‌కు పోయే మెయిన్ రూట్ కాబట్టి, వరుసగా వచ్చే వాహనాలను కంట్రోల్ చేయలేక డ్యాన్స్ చేసే పోలీస్ కానిస్టేబుల్‌ను, గ్రీన్ సిగ్నల్ పడగానే, అన్నిటికంటే ముందర ఉండి, స్టార్ట్ కాలేని ఆటోరిక్షాను, దాని వెనుకనే ఆగి, దాన్ని తప్పించుకుని పోయేలోపలే రెడ్ సిగ్నల్ పడటం చూసి ఏడుపుముఖం పెట్టే, ఆటోరిక్షా డ్రైవర్‌ను తిట్టే '42' నెంబర్ డబుల్ డెక్కర్ బస్ డ్రైవర్‌ను, హుసేన్‌సాగర్ గాలి పీల్చటానికి స్కూటర్‌మీద రయ్యిమని పోతూ రెడ్ సిగ్నల్‌ను చూసి, బ్రేకు వేసి, ఆగి ప్రక్కనే రెయిల్స్‌మీద కూర్చుని ఉన్న మా నిజామ్ కాలేజీ హాస్టల్ స్టూడెంట్స్‌ను చూస్తూ యిబ్బందిగా ఒకరికొకరు దూరంగా జరిగే అందమైన జంటల్ను, ఏ తప్పూ చేయకపోయినా తనను పట్టుకున్న పోలీసును ఎంత యిచ్చి తప్పించుకోవాలా అని ఆలోచిస్తున్న సైకిల్ వాలాలను చూస్తూ కూర్చుంటే ఎంత టైము గడిచిందోకూడ తెలుసుకోలేము

ఒక పది నిమిషాలు ఆ రెయిల్స్‌మీద కూర్చొని, చిన్నగా లేచి ఆబిడ్స్‌వైపు నడక సాగించాను ఎదురుగా నిజామ్ కాలేజీ గేటు వద్ద కూర్చున్న కుంటి బిచ్చగాడు కన్పించాడు వాడిని చూడగానే నా ఆలోచనలు వాడిమీదకు పోయినవి

'వాడికి భార్యా, ముగ్గురు పిల్లలు ఉన్నారు ఒక కాలు లేదు ఎదురుగా ఓ బొచ్చె పెట్టుకుని, వచ్చి పోయే వాళ్ళకు తన కుంటికాలును చూపిస్తూ అడుక్కోవటమే వాడి దినచర్య అట్లా అడుక్కునే సంపాదనతో ప్లాన్డ్ అయిన (గవర్నమెంటువారి కోరికపై ముగ్గురే పిల్లలున్న) వాడి ఫ్యామిలీని ఎట్లా పోషిస్తున్నాడో వాడికి, ఆ భగవంతుడికి మాత్రమే తెలుసు ప్రపంచంలో వాడివంటివాళ్ళు ఎంతమంది ఉన్నారో! వాడు ఎదురుగా ఉన్నాడు కాబట్టి, వాణ్ణిగురించి ఆలోచిస్తున్నానేమో!

'ఆ కాలేజీలో చదివే ప్రతి విద్యార్థి, ఆ కుంటి వాడికి కనీసం ఒక్కసారైనా ఒక్క పైసా అయినా వేయకుండా ఉండడు నేనూ ఆ కాలేజీలోనే చదువుతున్నాను కాబట్టే రెండేళ్ళనుంచీ వాడు నాకు రెగ్యులర్ బెగ్గర్ అయినాడు

'వాడి ముఖం చూస్తేనే జాలి కలుగుతుంది కాలేజీ నుంచి వస్తూనో, పోతూనో వీలైనప్పుడల్లా వాడికి రెండు పైసలో, మూడు పైసలో చిల్లర

మనిషి

లేకపోతే అయిదు పైసలో వేయటం నాకు అలవాటు అయింది

'నన్ను అంత దూరంలో చూడగానే వాడు నన్ను గుర్తుపట్టాడు ఒక చేయి ఎత్తి సలామ్ పెట్టాడు చిరునవ్వు నవ్వుతూ, నేను వాడి దగ్గరికి వెళ్ళి, వాడి బొచ్చెలో పైసలు వేసి అక్కడినుంచి కదిలిన దనుక వాడి చేయి క్రిందికి దిగదు వాడి చిరునవ్వు ఆగదు వాడలా నవ్వుతూ, నేనిచ్చే రెండు, మూడు పైసలే ఆనందంగా తీసుకుంటుంటే మనసు స్పందిస్తుంది నేను చాలా మంచిపని చేస్తున్నానన్న ఆలోచనతో గర్వించేవాణ్ణి మనసెంతో హాయిగా ఉంటుంది

మొదట్లో వాడి దగ్గరకు వెళ్ళిన తరువాతగాని జేబులో చేయిపెట్టి, పైసలు తీసేవాణ్ణి, తరువాత తరువాత, జేబులో పైసలు తీసినదనుక వాడు సలామ్ పెట్టటానికి ఎత్తిన చేయి దింపకపోతూ, చిరునవ్వు ఆపకపోతూంటే, వాణ్ణి అంతసేపు యిబ్బంది పెట్టటానికి సిగ్గనిపించేది అందుకని, అప్పటినుంచీ వాడు అంత దూరంలో కనపడగానే జేబులోనుంచి ఓ రెండు పైసల బిళ్ళో, మూడు పైసల బిళ్ళో తీసి చేతిలో పట్టుకుని, చేతిని జేబులోనే ఉంచుకుని వాడి దగ్గరకు పోగానే గబుక్కున చేతిలోని పైసలు వాడి బొచ్చెలో వేసి, నడక ఆపకుండా సాగిపోయేవాడిని దీనివల్ల వాడి శ్రమ కొంత తగ్గించాననుకోవటంతో యింకా కొద్దిగ ఆనందం కలిగింది

'నిజానికి వాడికి వేసే పైసా, రెండు పైసలు చాలామందికి లెక్కలోకే రావు వెయ్యి మందిలో తొమ్మిది వందల తొంభై మంది ఆ పైసా, రెండు పైసల్ని అసలు కేర్ చేయరు కాని, అదే పైసన్న వాడు జాగ్రత్తగా ఏరుకుంటూ, లెక్క కట్టుకుంటూ, వాటితోనే జీవనం గడుపుతున్నాడంటే — ఎలాగో అనిపిస్తుంది ఆ పైసలు తీసుకునేటప్పుడు వాడి కళ్ళలో ఎంత తృప్తి! వాడి ముఖంలో ఎంత ఆనందం!'

ఆలోచనల్లో, అతి నెమ్మదిగా నడుస్తూ, వాడికి వంద గజాల దూరంలోకి వచ్చాను

గబుక్కున ఓ ఆలోచన వచ్చింది 'ఇన్ని రోజులూ ఎప్పుడూ వాడికి అయిదు పైసల కంటే ఎక్కువ యిచ్చి ఎరుగను కానీ యీ రోజు సంక్రాంతి పండుగ అందరికీ ఎంతో ముఖ్యమైన పండుగ వాడి సంపాదన రోజూలాగే ఉంటుంది కాబట్టి, వాడి దృష్టిలో యీ రోజుకు, యితర రోజులకు పెద్ద తేడా ఉండదు కాబట్టి, యీ రోజు ఎప్పటిలా కాకుండా, ఒక రూపాయి యిస్తే, వాడు చాలా సంతోషపడ్తాడు ఒక రూపాయికి యీ రోజులలో ఏం విలువ ఉంది? సినిమా హాలుకు వెళ్ళి రూపాయిన్నర బుకింగ్ దగ్గర ఉన్న రష్‌ను చూసి ఏ మాత్రం సందేహించకుండా రెండు రూపాయిల టిక్కెట్‌కు పోయే మనకు యీ రూపాయి ఏం లెక్క? హోటల్‌కు వెళ్ళి, రేటు ఎక్కువై, సైజు తక్కువై ఉన్న ఫలహారాలు తిని, వాడు వేసిన బిల్లు మారు మాటాడకుండా చెల్లించి వచ్చే మనలో చాలా మందికి ఈ రూపాయి ఎంత విలువ? ఏమైనా ఈ రోజు వాడికి రూపాయి యివ్వవలసిందే' దృఢ నిశ్చయానికి వచ్చాను

జాగ్రత్తగా ఒక రూపాయి నోటు తీసి చేతిలో పట్టుకుని, అలవాటు ప్రకారం చేతిని జేబులో పెట్టుకున్నాను, నడుస్తూనే

వాడికి యాభై గజాల దూరంలోకి వచ్చేశాను వాడివైపు దృష్టి సారించాను వాడు అటువైపు తిరిగి ఎవరితోనో మాట్లాడుతున్నాడు

మళ్ళీ ఆలోచనల్లో పడ్డాను 'ఈ రూపాయి చూసి వాడెంత సంతోషపడ్తాడో! వాడి భార్యా, పిల్లలు ఆనందంతో ఉబ్బిపోతారేమో! ఆ రూపాయితో ఏమైనా కొనుక్కు తినే వాడి పిల్లల్ను చూసి ఆ తల్లితండ్రుల మనసెంత సంతోషంతో గంతులేస్తుందో!

సంతోషంతో పొంగిపోతున్న వాడూ, వాడి భార్యా, పిల్లలూ కళ్ళలో మెదిలారు

వాడికి ఇరవై గజాల దూరంలోకి వచ్చాను' వాడు యింకా అటే తిరిగి మాట్లాడుతున్నాడు జేబులోని చేతిలో మడిచివున్న రూపాయినోటు నలిగిపోతున్నది

'ఈరోజు వాడికికూడ పండుగ జేసుకునే అవకాశాన్నిస్తున్న నేను ఎంత అదృష్టవంతుడ్ని? నిజంగా దేవుడే వుంటే ఎంతో సంతోషపడ్తాడు' ఒక బీదవాణ్ణి సంతోషపెడ్తున్నాననే ఆలోచనతో మనసంతా ఏదో హాయితో నిండిపోయింది

వాడికి పది గజాల దూరంలోకి వచ్చేశాను

వాడివైపు చూశాను నేనిచ్చే రూపాయిని చూసి వాడి ముఖం ఎంత వెలిగిపోతుందో చూడాలని మనసు తొందరపెడ్తున్నది

వాడింకా అటేతిరిగి మాట్లాడుతున్నాడు వాడి ముఖం నాకు కనపడటంలేదు చేతిలో రూపాయి చెమటతో తడిసిపోతున్నది పిడికిలిలో నలిగిపోతున్నది జేబులోంచి చేయి తీయబోయి మళ్ళీ అంతలోనే లోనికి నెట్టేశాను

తొమ్మిదిగజాలు ఎనిమిది దగ్గిర పడ్తున్నాను వాడు యిటువైపు చూడటంలేదు జేబులోంచి చేయిని తీయటానికి మాటిమాటికి ప్రయత్నిస్తున్నాను మళ్ళీ లోపలకు నెట్టేస్తున్నాను

అయిదు గజాలు నాలుగు మూడు అతి దగ్గరగా వచ్చేశాను అప్పటికీ వాడు నావైపు తిరుగలేదు అలవాటుగా సలామ్‌చేసే వాడి చేయి పైకి లేవలేదు వాడి చిరునవ్వు నాకగుపించలేదు

రూపాయినోటు మడతపెట్టినట్లే వున్నది పిడికిలి బిగించినట్లే వున్నది చేయి జేబులోనేవున్నది

రెండుగజాలు ఒకటి

పిడికిలి విడివడలేదు చేయి బయటికిరాలేదు వాడిని దాటాను నడక ఆపలేదు వాడివైపు చూడలేదు

ఒక రెండునిమిషాలుమెదడంతా శూన్యమైంది

కొద్దిసేపటికి మెదడు పనిచేయటం ప్రారంభించింది 'ఏం చేయాలనుకున్నాను? ఏం చేశాను ఎందుకు చేశాను?' జవాబు దొరకలేదు

జేబులో చేయి బయటికితీసి, పిడికిలి తెరి చూశాను చెమటతో తడిసి, నలిగిపోయిన రూపా ''ఓ మనిషీ! నీవు పొగడ్తకు బానిసవు అహ దాసుడవు'' అని వెక్కిరించినట్లు అనిపించింది ●



"నాకు చిన్న పిల్లలంటె ఇష్టం వాళ్లతో కలిసి మెలిసిఉంటే హాయిగా ఉంటుంది. బి యిడి కి అంత కష్టపడలేను అసలు సర్సరీ ట్రైనింగులాంటి దేదైనా చేద్దామని అనుకున్నాను కానీ వీలుకాలేదు ఇక్కడికి వచ్చాక ఎమ్ ఏ లో చేరాలని బుద్ధిపుట్టి చేరాను అదృష్టవశాత్తు నాకు మీరు కలిశారు పైగా పరిచోట లెక్చరరుగా చేరితే అక్కడ రూల్సు, రెగ్యులేషన్స్‌కి కట్టుపడి ఉండాలి ఏ రోజైనా నేను చెయ్యలేకపోతే మాటపడాలి ఇదైతే మా అత్తయ్యస్కూలు గనుక ఓపిక లేనప్పుడు మానేసినా ఫరవా లేదు ఒకళ్లు అంటారని భయంలేదు"

నెమ్మదిగా శశి ఇచ్చిన సమాధానం విని సైలెంటుగా ఉండిపోయింది చంద్రకాంత.

(గత సంచిక తరువాయి)

"ఏం జ్యోత్స్నా— నువ్వేం మాట్లాడవు" కుముద రెట్టించి అడిగింది. అప్పుడే

వెన్నెల కన్నెలు
డి. విద్యేశ్వరి

జ్యోత్స్న కళ్లల్లో బెదురు, సిగ్గు ఏవేవో వచ్చేశాయి మిగిలినవాళ్ళిద్దరూ అది చూసి కుముదమీద విరుచుకుపడ్డారు

"ఏదో ఉంది. మాకు తెలియకుండా మీరిద్దరూ దాస్తున్నా"రని.

"జ్యోత్స్న మనకొక న్యూస్ చెప్తుందిట. మనం వింటామట" కుముద కళ్లు, మొహం నవ్వుతో నిండిపోయాయి ఇంక దాచలేనన్నట్టుగా జ్యోత్స్న తల వంచుకుని "నా పెళ్లి" అంది. "ఎప్పుడు?— ఎక్కడ? ఎప్పుడు కుదిరింది?— మా కెందుకు చెప్ప లేదు? కుముద కెలా తెలుసు" వడగళ్లలా ప్రశ్నలు రాలాయి.

"చివరి ప్రశ్నకి నేను సమాధానం చెప్తేస్తాను. మిగిలినవాటికి జ్యోత్స్న చెప్తుంది.

మొన్న నొకరోజున మా అమ్మగారికి జ్యోత్స్న వాళ్లమ్మగారు కలిసి చెప్పారుట. పరీక్షలు రెండు రోజుల్లో అయిపోతాయి ఈలోగా మనకి తెలిసిపోయిందంటే, ఏడిపిస్తామని మనతో ఫ్రీగా ఉంటుందో ఉండదో అని నేనెవరికీ చెప్పలేదు. వివరాలు నాకు కొద్దిగా తెలుసుననుకోండి. అయినా నేను చెప్పను. ఎవరి సంగతులు వాళ్లు చెప్తేనే బావుంటుంది కమాన్ జ్యోత్స్నా ప్రొసీడ్'' కుముద ప్రోత్సహించింది

''ఈ బస్‌స్టాండ్‌లోకాదు మా ఇంటికి వెడదాం అక్కడైతే అన్నీ చెప్తాను అదుగో బస్ వస్తోంది ప్లీజ్ బస్‌లో ఎవరూ పెళ్లి మాటెత్తకండి నా కెలాగో ఉంటుంది'' పుస్తకాలు చేతిలోకి తీసుకుని లేచిందిజ్యోత్స్న అంతా కూర్చున్నచోటునించి లేచారు

జ్యోత్స్న వాళ్లిల్లు చేరాక, కాఫీలు, టిఫిన్లు, పరీక్షల పరామర్శలు, విమర్శలు అన్నీ అయాక ఒక గదిలో చేరారు

''ఇంక చెప్పు'' అంది చంద్రకాంత

''ఏం చెప్పను'' దిక్కులు చూసింది జ్యోత్స్న.

''కొడతానంతే— ఇంతదూరం తీసుకొచ్చి ఏం చెప్పనా? పురాణం చెప్పు'' చంద్రకాంత క్యూరియాసిటీ హద్దుల్లో వుండటంలేదు

''చంద్రా నువ్వలా బెదిరించకు'' శశికళ వారింపు

జ్యోత్స్న రక్షణకి కుముద వచ్చింది

''జోత్స్నా! మీ కాబోయేవారేంచేస్తారు'' నెమ్మదిగా ఒక్కొక్క ప్రశ్నే వెయ్యటం క్షేమమని, ఆరిందాలా అడిగింది బుద్ధిగా టీచర్‌కి జవాబు చెప్పే విద్యార్థినిలా తలొంచుకుని జ్యోత్స్న సమాధానాలు చెప్పడం మొదలుపెట్టింది

''ఎమ్ ఎస్‌సి, పి హెచ్ డి విశాఖపట్నంలో లెక్చరరుట''

''అమ్మా, నాన్న, లక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు ఉన్నారా?''

''అంతా వున్నారు ఇద్దరు చెల్లెళ్లు, ముగ్గురు తమ్ముళ్లు ఈయనే పెద్ద''

''ఆడపడుచులకి పెళ్ళిళ్లయాయా?''

''అయ్యాయి''

''ఏమిటి కుముదా? ఈ అమ్మమ్మ ప్రశ్నలు మన జ్యోత్స్నని అడిగేవి ఇవేనా?'' శశి విసుక్కుంది

''అదికాదమ్మాయి— మనమ్మాయేమో

వెన్నెల కన్నెలు

మనముందే ముడుచుకుపోతోంది దీన్ని నెమ్మదిగా దార్లోపెట్టి మన మామ్మూలు మూడ్‌లోకి లాగి అన్నీ చెప్పిద్దామని నా ప్రయత్నం. మీ రూరికే మమ్మల్ని హడావుడి పెట్టకండి'' శశికి బదులుచెప్పి జ్యోత్స్న వైపు తిరిగి, ''చూడు జ్యోత్స్నా! నువ్వేమో అడగందే చెప్పవు, వీళ్లేమో నన్ను లిడుతున్నారు. అసలు మొదటినుంచీ నువ్వేచెప్పు'' అంది కుముద.

''ఏం చెప్పను'' ఈ డ్రామాకి జోత్స్నకే నవ్వొచ్చింది.

''మీరు మధ్యలో ఏం అడగొద్దు. నాకు తెలిసింది చెప్తాను'' అని మొదలుపెట్టింది.

''అసలు నా పెళ్లి గురించి మా వాళ్లు ఆలోచిస్తున్నారన్న అయిడియాయే నాకు లేదు. మన పరీక్షల ముందే నాన్నగారు నాతో

> ***జరిగినకథ 1:*** ఎం ఎ చదువుకునే కుముద, శశికళ, జ్యోత్స్న, చంద్రకాంతలు ప్రాణ స్నేహితులు జ్యోత్స్న పెళ్లికి వచ్చిన మిగిలిన ముగ్గురూ కోపిష్టిలావున్న పెళ్లికొడుకుని చూసి, భయస్తురాలైన జ్యోత్స్న అతనితో ఎలా సమాధానపడుతుందా అని మథనపడ్డారు

చెప్పారు వీళ్లని గురించి ఎవరో తెలిసినవాళ్లు చెప్పారని, మర్యాదస్తులని, నేను అవునంటే విశాఖపట్నం వెడతానని అన్నారు నా కసలు పరీక్షలభయంలో ఏమీ తోచటంలేదు. ఏం చెప్పాలో తెలియక ''మీ ఇష్టం'' అన్నాను వాళ్ళు వచ్చివెళ్లారు''

''అతన్ని బాగాచూశావా? ఎలాఉంటాడు? అందంగా వుంటాడా?'' చంద్ర ఆగలేకపోతోంది

''భయమేసి చస్తే చూడటమేమిటి? ఆ కాస్సేపటిలో అక్కడినుంచి బయటపడితే చాలురా దేవుడా—అనుకుంటే''

''నేనైతేనా నిలబెట్టి ప్రశ్నలు వేసేదాన్ని అయినా చూడకుండా ఎలా ఒప్పుకున్నావు?''

''చంద్రా! నీ పెళ్లి చూపులంటే జాలిపడవలసింది ఆ వచ్చే అబ్బాయి మీద పాపం! ఎవరో ఎక్కడున్నాడో!'' శశిబాధ

''ఈ పిట్టకథ లాపండి. జ్యోత్స్న చెప్పు చెప్పు'' హెచ్చరించింది కుముద.

''ఇకేం చెప్పను. వాళ్లు చేసుకుంటామన్నారుట నీ కిష్టం అయితే మాట్లాడుతానని అన్నారు నాన్నగారు ఇష్టం అయిష్టం అనడానికి కారణాలు ఏమున్నాయి? అన్నీ పెద్దవాళ్లే చూస్తారుగదా. ''మీ ఇష్టం' అన్నాను. నాన్నగారు మొన్న వెళ్లారు లగ్నం పెట్టుకు రావడానికి ఇవాళ వస్తానన్నారు వచ్చి వుంటారు ఉండండి అమ్మ బజారు నించి వచ్చి వుంటుంది. ఇప్పుడే వస్తాను'' మాట్లాడుతూనే బయటికివెళ్లింది జ్యోత్స్న.

''ఇదుత్తి అడివిమాలోకం. దీన్ని ఏం అడిగినా లాభంలేదు'' చంద్ర నిరుత్సాహపడింది

''తనదాకా వస్తేకాని తెలియదుట''

''నువ్వెప్పుడూ డిఫెన్సే నేనైతేనా టకటకా మీరడక్కుండానే అన్నీ చెప్పేస్తాను'' కుముదకి సమాధానం చెప్పింది చంద్ర

''జ్యోత్స్న చాలా భయపడుతున్నట్లుంది కదూ'' శశి అంది

''భయంకాదా ఇన్నాళ్లూ ఒకలాపెరిగాం. ఉన్నాం ఇప్పుడు కొత్తవాళ్ల మధ్యలోకి వెళ్లాలంటే, వాళ్లెలాంటివాళ్లో, అందులో అసలే జ్యోత్స్న కదా'' కుముద అంటుండగానే జ్యోత్స్న వాళ్లమ్మగారు అక్కడికి వచ్చారు


''ఏమర్రా, పరీక్షలు బాగా రాశారా మీ స్నేహితురాలు దారితీసింది వెనకాల ఎవరున్నారు'' అంటూ

''పిన్నిగారూ జ్యోత్స్న మాకేం చెప్పలేదు మీరైనా వివరాలు చెప్పండి'' సర్దుకుని కూర్చుని అడిగింది శశి

''మధ్యాహ్నమే మీ బాబాయిగారు వచ్చారమ్మా ముహూర్తం పెట్టించుకుని ఇరవై రోజుల్లో ఉంది పైనెల్లో ముహూర్తాలున్నాయిట కాని వాళ్ళు ఇప్పుడే చెయ్యాలన్నారుట ఇంత తొందరలో ఏం చెయ్యాలో, ఎలా చెయ్యాలో అర్థంకావటంలేదు''

''వాళ్ళు మంచివాళ్లేనాండి'' సందు చూసుకుని అడిగింది కుముద

''ఏం మంచో ఎలా చెప్పగలం? మధ్యవాళ్లు చెప్పిన మాటలు నమ్మాలి వాళ్ళు కొత్తవాళ్ళు ఆ అబ్బాయి లక్షణంగా ఉన్నాడు మరి మిమ్మల్ని ఎమ్ ఏ చదివించాంకదా, ఇంకా ఎక్కువ చదువుకున్న వాళ్లని తేవాలంటే ఎంత కష్టం? డబ్బు


చేసిన పరీక్షల వలన తేలింది...
రుచికీ,
విటమిన్లకూ, పుష్టికీ
బిస్కట్ అంటేనే ఇది
బ్రిటానియా
గ్లూకోజ్-డి
బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనిని కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది!
బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి!
అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.
బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి
BRITANNIA Glucose
BRITANNIA Glucose-D THE VITAMINISED BISCUIT
BRITANNIA Glucose-D THE SWEET TASTE OF ENERGY
ఇప్పుడు ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో
లింటాస్-B3C.GL-10-140TL



విషయంలో కొంచెం ఇబ్బంది పెట్టారనుకోండి. ముందు పదివేలకి ఒప్పుకుని, తీరా నిన్న ముహూర్తం పెట్టుకోడానికి వెళ్లినప్పుడు ఇంకో వెయ్యి ఎక్కువ కావాలన్నారుట ఇంత దూరంవచ్చి, వెయ్యిరూపాయలకి మొహం చూసుకుంటే బావుండదని ఇచ్చివచ్చారు. చదువు, చక్కదనం, మంచి ఉద్యోగం, ఆస్తి అన్నీ ఉన్నాయి. ఇప్పుడు మాట పోగొట్టుకుంటే, దానికి మళ్లీ ఇంత మంచి సంబంధం వస్తుందో, రాదో! గుణం పైకి కన్పించదు కదా! వాళ్లు—వీళ్లు చెప్పిందే నమ్మాలి ఆ పైన దీని అదృష్టం ఇదసలే ఉల్టి మొఖ్గా మాటన్ఫురాలు" ఆవిడ మనసులో ఉన్న మాట బయట పెట్టేశారు

"మనం ఎందుకు లేనిపోనివన్నీ అనుకోవాలండీ అలా ప్రవర్తించడానికి వాళ్ల కారణాలు ఏమిటో?" ఏదో మాట్లాడాలి గనుక మాట్లాడింది కుముద

ఇంకా కాసేపు కూర్చుని కొనవలసిన చీరలు, నగలు అన్నీ చెప్పుకుని ముగ్గురూ వెళ్లొస్తామని చెప్పి లేచారు బస్‌కోసం నడుస్తున్నప్పుడు చంద్రే ముందుగా "మనం ఎమ్ ఏ చదివితే, మనం చేసుకునే వాళ్లు మనకన్నా ఎక్కువ చదివి ఉండాలన్న నియమం ఏమిటో నాకర్థం కాదు మంచివాళ్లయి, జీవితంలో స్థిరపడ్డవాళ్లయితే చాలదా" అంది

"అది చాలామంది పెద్దవాళ్లకి ఇష్టం ఉండదు మా అమ్మాయి కన్నా అల్లుడు ఎక్కువ చదువుకునే ఉండాలంటారు లేకపోతే నలుగురిలో వాళ్లకి చిన్నతనం అయినా మగవాళ్లు మాత్రం భార్య తనకన్నా ఎక్కువ చదువుకుంటే ఇష్టపడతరా" ఏదో ఆలోచిస్తూనే సమాధానం చెప్పింది కుముద

"ఏమో నేనుకూడా ఈమాట ఒప్పుకోలేను. చాలామంది ఆడపిల్లలు చదువుకుంటున్నారు. పి హెచ్‌డీలు కూడా ఉన్నారు కేవలం పెద్ద డిగ్రీ ఉండాలని అనుకోవడం కన్నా, మనిషి మంచితనం, ఇద్దరూ ఒకళ్లనొకళ్లు అర్థంచేసుకునే సహృదయత ఉంటే చాలనుకుంటాను"

"మనం అలాగే అనుకుంటాం శశీ, మన పెద్దవాళ్లు అనుకోవాలికదా"

"కాదు కుముదా! ఇప్పుడు చూడు, అన్నీ ఉన్నాయి. కాని వాళ్లు వెయ్యిరూపాయలకి

గొడవ పెట్టారంటే ఏమనుకోవాలి ? డిగ్రీ వుండి సంస్కారం లేకపోతే ఫలం ఏమిటి ? డబ్బు ఇవ్వగలరు గనుక ఇచ్చారనుకో వాళ్ల గుణం గురించి సందేహం రావటంలేదా ? ఆస్తికూడా ఉంది అంటున్నారు ఇలా చీటికి మాటికి గొడవలుపెట్టి సాధించే వాళ్లైతే జ్యోత్స్న ముందు ముందు ఎలా బతుకు తుంది ?''

''రాసిపెట్టినదేదీ తప్పదు మంచే జరగాలని కోరుకుందాం మనం లేనిపోనివి ఆలోచించి మనస్సులు పాడుచేసుకోవడం ఎందుకు? పెళ్లిలోగా జ్యోత్స్నని మనం చూసివస్తూ ఉందాం ఊరుకూడా మారిపోతుందికదా !''

''నీ వేదాంతం నాకు నచ్చదు కుముదా జ్యోత్స్నకి ప్రపంచం గురించి చాలాతెలియాలి అన్నిటికీ భయపడితే ఎలా''.

''నువ్వు నేర్పుదువుగానిలేవద ' — చంద్ర మాట కొట్టిపారేసింది కుముద.

3

జ్యోత్స్న పెళ్లయి వెళ్లిపోయింది ఒక నెల తరువాత క్లుప్తంగా స్నేహితులు ముగ్గురికీ కలిపి ఒక ఉత్తరం రాసింది అషాఢ మాసం వాళ్లత్తగారే ఎక్కైనా వెళ్లాలనుకుంటున్నారని; అందువల్ల తను రావడం శ్రావణమాసందాకా కుదరదని అంతా కొత్తగా ఉందని, ఆడపడుచులు, మరుదులు అంతా సరదాగానే ఉంటారని రాసింది.

ముగ్గురూ ఆ ఉత్తరం చూసి నిరుత్సాహ పడ్డారు. కొత్త కాపురం భర్తని గురించి చాలా రాస్తుందని, ఉత్తరం అంతా ''మావారి'' కబుర్లతోనే నిండిపోతుందని అనుకున్నారు. అదేమీలేదు ''ముగ్గుర్నీ చూడాలని, అందరి కోసం బెంగగా ఉందని'' రాసింది ''జ్యోత్స్న బర్త కోపదారివాడేమో'' అనుకున్నారు శశి, కుముద చంద్రమాత్రం ''జ్యోత్స్న పెళ్లయినా పిరికిగానే ఉందని'' విసుక్కుంది. ''పుట్టుకతో వచ్చిన గుణం మారదని,అయినా ఇంత తొందరగా జ్యోత్స్న ఏం మారుతుందని'' కుముద అంటే ''బతకాలంటే మార్చుకోవాలని'' చంద్ర వాదించింది

''అందరికీ నీ అంత ధైర్యం, వాక్చాతుర్యం ఉండవని'' శశి సమాధానం చెప్పింది ఈ వాదోపవాదాలు కబుర్లలో భాగంగా రోజులు గడిచాయి రిజల్ట్సు వచ్చాయి. కుముదకి ఫస్టుక్లాసు, మిగిలిన ముగ్గురికీ సెకండు క్లాసు వచ్చింది జ్యోత్స్న దగ్గరనుంచి అభినందనలు తప్ప ఉత్తరంరాలేదు

శశి ప్రైమరీ స్కూల్లో చేరింది చాలా సరదాగా ఉందని, చిన్నపిల్లలకి పాఠం చెప్పడం, వాళ్ల మధ్యలో గడపడం చాలా హాయిగా ఉందని జ్యోత్స్నకి రాసింది కుముద, చంద్ర పి హెచ్‌డి లో చేరారు. కుముదకి స్కాలర్‌షిప్ వచ్చింది చంద్ర ఒక ప్రైవేటు కాలేజీలో లెక్చరరుగా చేరింది వీళ్లుకూడా ఎవరి అనుభవాలతో వాళ్లు జ్యోత్స్నకి ఉత్తరాలు రాయాలనుకున్నారు గాని, అటునుంచి ఒక్క ఉత్తరం, (గ్రీటింగ్స్‌తప్ప, శశికి కూడా సమాధానం రాకపోతే రాయటానికి సందేహించి ఊరుకున్నారు అంతా శ్రావణమాసంకోసం ఎదురు చూస్తున్నారు చంద్ర కాలేజీ జ్యోత్స్న వాళ్లింటికి దగ్గర కావటం చేత అప్పుడప్పుడు క్షేమ వార్తలు తనే మోసుకొస్తుంది. ''పుట్టింటికి కూడా జ్యోత్స్న ఉత్తరాలు తక్కువగా రాస్తుందని, అల్లుడే వారానికో పదిరోజులకో క్షేమం రాస్తాడని, ఇక్కడనుంచి చూసిరమ్మని ఎవరినైనా పంపుదామంటే ఎవరికీ వీలు కావటం లేదని'' జ్యోత్స్న వాళ్లమ్మగారు చెప్పారని చెప్పింది చంద్ర

శ్రావణమాసం వచ్చింది. మొదటి మంగళవారం రేపనగా జ్యోత్స్న వచ్చింది చంద్ర వార్త తేగానే, ఆఘమేఘాలమీద జ్యోత్స్న

రబ్బరు ఆనకట్టలు

ఉరల్ పర్వత సమీపంలోని ఉఫా నగరంలో కృత్రిమ రబ్బరు కర్మాగారం వుంది ఇక్కడ చిన్న చిన్న నదులకీ, వాగులకీ, దొరువులకీ అడ్డంగా ఆనకట్టలు కట్టేందుకు, నార—రబ్బరుతో గుడ్డ పలకలు తయారు చేస్తున్నారు ఈ గుడ్డ మెత్తగావున్నా, బాగా మన్నుతుంది చదరపు మీటరుకు నలభయి టన్నుల ఒత్తిడి వరకూ ఆపగలదు ఈ పలకల రవాణా సులభం వానితో కొద్ది గంటలలో డాము కట్టుబడి పూర్తి చేయవచ్చు ఈ ఆనకట్టవంల పదులూ, పాతికల హెక్టార్ల భూములు సాగు అవులాయి ఈ నార పలకల డాములు చాల లాభకరమని నిపుణులు నిర్ణయించారు

వెన్నెల కన్నెలు

ముందు వాలారు జ్యోత్స్న కొద్దిగా నల్లబడింది. బాగా చిక్కింది. స్నేహితులని చూడగానే కళ్లు నీళ్లతో నిండిపోయాయి కొత్తగా కాపురానికి వెళ్లినవాళ్లు ఉండేటంత ఉత్సాహంగా లేదేమో అనిపించేటట్లుగా ఉంది. కుశల ప్రశ్నలయ్యాక జ్యోత్స్న కాపురం మీదకి మళ్లింది సంభాషణ ముందు జ్యోత్స్న ఏమీ చెప్పలేదు. "మాతో కూడా చెప్పకూడదా" అని నిష్ఠురమాడాక చెప్పింది నెమ్మదిగా.


జ్యోత్స్న భర్తకి కోపం చాలా తొందరగా వస్తుంది అన్నీ అనుకున్న ప్రైముకి, అనుకున్నట్టుగా జరగాలి. లేకపోతే కేకలు వేస్తాడట ఇంట్లో అందరికీ, అతనంటే భయం ఎవరూ అతనికి ఎదురు చెప్పకూడదు నాకసలే కేకలు వింటే భయం. చేసేదికూడా మర్చిపోతాను అందుకే మరీ ఆయన ఇంట్లో ఉన్నంతసేపు కత్తి మీద సాములా ఉంటుంది. ఆ వాతావరణానికి అలవాటు పడాలంటే కొన్నాళ్లు పడుతుంది. ఇంకా కొత్తకదా, ఎప్పుడూ అమ్మవాళ్లని విడిచి ఉండలేదుకూడా బెంగగా ఉంటుంది మా అత్తగారు వాళ్లంతా నేనంటే అభిమానంగానే ఉంటారు తన అత్తవారిని, భర్తని గురించి పూర్తిగా చెడ్డవాళ్లని స్నేహితులుఅనుకోకుండాఉండేటట్టుపూర్తిచేసింది.

"మాకెందుకు ఉత్తరాలు రాయలేదు. అదికూడా మీ ఆయనకి ఇష్టం ఉండదా?" చంద్ర అడిగింది.

ఈ ప్రశ్న జ్యోత్స్నని ఇబ్బందే పెట్టింది. కాని చంద్ర వదలలేదు.

"ఇష్టంలేదని ఎప్పుడూ అనలేదు. కాని రాద్దామని కూచుంటే ఎవరో ఒకరు వస్తారు ఆపేస్తాను." జ్యోత్స్న చెప్పిన కారణం ఎవరికీ సందర్భంగా కన్పించలేదు కాని ఎవరూ మళ్లీ ఆ ప్రశ్న రెట్టించలేదు ముగ్గురికీ ఒకే అనుమానం "అతనేదో అని ఉంటాడని" ఆ తరువాత కుముద, చంద్రం రీసెర్చి, చంద్ర కాలేజీ, శశి స్కూలు ఈ కబుర్లలో పడిపోయారు ఆ నెల్లో వీలైనన్నిసార్లు కలుసుకుని కబుర్లన్నీ చెప్పుకున్నారు

శ్రావణమాసం వెళ్లాక జ్యోత్స్న మళ్లీ అత్తవారింటికి వెళ్లిపోయింది. రోజులు, వారాలు, నెలలుగా సంవత్సరం గడచిపోయింది.



ఈ మధ్యలో జ్యోత్స్న భర్తతో కలిసివచ్చి ఒక నాలుగు రోజులే ఉండి వెళ్లింది స్నేహితులు కలుసుకున్నారేలప్ప తీరిగ్గా మాట్లాడుకోవడానికి వీలుకాలేదు జ్యోత్స్న తన స్నేహితులని భర్తకి పరిచయం చెయ్యలేదు వీళ్లు కూడా "ఎందుకని" అడగలేదు "అతనంత స్నేహాన్ని కోరే మనిషికాదేమో!" అనుకుని ఊరుకున్నారు

రెండో సంవత్సరం గడిచేటప్పటికి జ్యోత్స్నకి కూతురు పుట్టింది. మూడవ నెల్లో పిల్లనెత్తుకుని కూడా వెళ్లిపోయింది. ఇప్పటికి జ్యోత్స్న భర్త ధోరణికి అలవాటు పడింది. కొత్తలోలాగా కేకలువేస్తే బెదిరి, ఒక పనికి ఇంకో పనిచేసి, ఇంకా తిట్లు తినకుండా తాపీగా ఉండటం నేర్చుకుంది. "కూతురు పుట్టాక సీనియారిటీ వచ్చింది. ఇంక గట్టిగా ఎదురు సమాధానం చెప్పమని" చంద్ర సలహా ఇచ్చింది.

"రెండు చేతులూ కలిస్తేనే చప్పట్లు. ఆ కాస్సేపు నేను ఊరుకుంటే ఏ గొడవా ఉండదు ఇద్దరం నోరు చేసుకుంటే కాపురం వీధుల్లోనే అది నాకు చేతకాదు అయినా ఆ కోపం ఆ కేకలతోనే పోతుంది తరువాత మనస్సులో ఏమీ ఉండదు. లోపలేదో పెట్టుకుని పైకి అది చెప్పకుండా ఊరికే సాధిస్తుంటే మరీ నరకంకదా, నాకా బాధలేదు పని చేస్తున్నప్పుడే ఏ పొరపాటు రాకుండా ఉంటే సరి" చంద్ర సలహా జ్యోత్స్న కొట్టి పారేసింది.

"మనుషులన్నాక పొరపాటు, రోగం, రొప్పు రాకుండా ఉంటాయా? అన్నీ వాళ్ళకి వీలుగా జరగలనుకున్నప్పుడు ఎదుటి వాళ్ళని గురించి కొంచెమైనా ఆలోచించాలని తెలియదా?" సీరియస్సైపోతున్న చంద్ర ధోరణికి బ్రేకువేసి టాపిక్ మార్చింది కుముద

జ్యోత్స్న పద్ధతి చంద్రకి నచ్చకుండానే ఇంకో రెండేళ్ళు గడిచాయి కుముద, చంద్ర థీసిస్ సీరియస్‌గా రాసే ప్రయత్నంలో పడిపోయారు శశి రొటీన్‌లో మార్పులేదు పిల్లల మనస్తత్వం, వాళ్ళ ఇష్టా ఇష్టాలు వీటిని గురించి తెలుసుకోవడం అప్పుడప్పుడే దైనా రాయాలనిపిస్తే రాయడం ఇంతే జ్యోత్స్నకి కూతురు తరువాత ఒక ఎబార్షన్ అయింది చాలా జబ్బుచేసి చచ్చి బ్రతికినంత పనయింది. మళ్ళీ పురిటి రోజులని విని ముగ్గురూ ఆశ్చర్యపడ్డారు జ్యోత్స్న ఇప్పుడు పుట్టింటికి వచ్చినా ఎక్కువ రోజులుండటం మ వచ్చినప్పుడల్లా అంతా కలిసినా, లోకాభి మాయణంతో గడుపుతారే తప్ప, ఇటువంటి షయాలు ఎలా మాట్లాడాలో తెలియక వరూ ఎత్తరు చాలామంది పెళ్ళయిన రువాత, పెళ్ళికాని స్నేహితుల్ని "నీ పెళ్ళెప్పుడు" అని అడుగుతూ ఉండటం కద్దు త్స్న ఇందుకు విరుద్ధంగా, ఎవరైనా ళ్ళని అడిగితే కూడా "పోనిద్దూ, కొన్నాళ్ళైనా ఫ్రీగా ఉంటారు" అంటుంది అది న్న ముగ్గురూ "జ్యోత్స్న సంసారం అనుకున్నంత హాయిగా లేదా" అని తర్కించుకోవడంతప్ప, జ్యోత్స్నని వివరాలు అడగడానికి, బాధ పెట్టటానికి ఎవరూ సాహసించలేదు కుముద వాళ్ళమ్మగారి ద్వారా తెలిసిన మరో విషయం, "జ్యోత్స్న భర్తకి ఫామిలీ ప్లానింగుమీద నమ్మకంలేదని" ఈ రోజుల్లో కూడా ఇలా ఆలోచించేవాళ్ళుంటారా అని శశి, కుముద ఆశ్చర్యపడ్డారు చంద్ర మాత్రం "ఫామిలీ ప్లానింగుమీద నమ్మకం లేదా, రెండో పెళ్ళిమీద బాగా నమ్మకం ఉన్నట్టుంది ఈ లెక్కన జ్యోత్స్నకున్న ఓపిక్కి అది చచ్చిపోవడానికెన్నో ఏళ్ళు పట్టు"దని మండిపడింది.

జ్యోత్స్నకి కొడుకు పుట్టాడని తెలిసి ముగ్గురూ చూడటానికి వెళ్ళారు. తల్లీ, పిల్లవాడుకూడా చాలా నీరసంగా ఉన్నారని, ఈసారి రెండు మూడు నెలలు రెస్టుగా ఉండి మందు తీసుకోవాలని, డాక్టర్లు గట్టిగా

చెప్పడంతో మురళీకృష్ణ భార్యని పుట్టింట్లో ఉంచడానికి ఒప్పుకున్నాడు.

"పోనీలే జ్యోత్స్న చచ్చిపోతుందేమో అన్న భయమైనా ఉంది అతనికి, ఇది పోతే ఇంకొకర్తి అనుకోకుండా" చంద్ర ఈసడించింది, జ్యోత్స్న అక్కడ లేకుండా చూసి.

వెన్నెల కన్నెలు


"చూడు చంద్రా, మనుషులన్నవాళ్లకి ఎవరి వీక్‌నెస్‌లు వాళ్లకుంటాయి. దాన్నే పట్టుకుని సాధించి ఎదుటివాళ్లని బాధపెట్టడం ఎందుకు? జ్యోత్స్న భర్తని ఏమైనా అంటే అది మనసు కష్టపెట్టుకుంటుంది. నువ్వన్నంత మాత్రాన అతను మారిపోడుకదా!" శశి కొంచెం గట్టిగానే సమాధానం చెప్పింది. చంద్ర ఏదో అనబోయి జ్యోత్స్న రావడం చూసి ఆపేసింది.

(ఇంకా వుంది)

ప్రముఖ ప్రవాసాంధ్ర చిత్రకారుడు : శ్రీ వేలూరి రాధాకృష్ణ

—'అరుంధతి'

ఆంధ్రదేశంలో చిత్రకళను పునరుజ్జీవింప చేసిన ప్రథమశ్రేణి చిత్రకారుల్లో శ్రీ వేలూరిరాధాకృష్ణ ఒకరు 1930లో కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా "చిరివాడ" గ్రామంలో జన్మించారు



శ్రీ వేలూరి రాధాకృష్ణ

ఆధ్యాత్మికతను ఆకళించుకొని భావరూపకమైన చిత్రాలు అనేకం వేసి శాశ్వతకీర్తినొందిన శ్రీవేలూరి రామమూర్తిగారు వీరి తండ్రి.

ప్రథమమున వీరు తండ్రివద్దనే చిత్ర రచన నేర్చుకున్నారు తరువాత కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మద్రాసులో ప్రథమ స్థానంలో డిప్లొమో పొందరు విశ్వవిఖ్యాత కళాకారుడు శ్రీ దేవిప్రసాద్ రయ్‌చౌధరి మరియు ఆచార్యనందకలాల్‌బోస్ వద్ద కొంత కాలం శిష్యరికం చేశారు.

వీరు గ్రాఫిక్సు, నూనెరంగులు, నీటిరంగులు, వాష్‌టెక్నిక్, టింపరా, నలుపు, తెలుపు మరియు లినోకట్ పద్ధతులలోనూ చిత్రాలు గీస్తుంటారు. సాంప్రదాయక కళారీతులలోనూ, ఆధునికదోరణుల లోనూ కూడ చిత్రాలు రచిస్తారు. మనరాష్ట్రంలో ఒక కళాకారుడు వివిధ పద్ధతులకు చెందిన చిత్రాలు గీయడం చాల అరుదు. వీరు దాదాపు అన్ని టెక్నిక్‌ల లోనూ, రీతులలోనూ చిత్రాలు సృష్టించడం ప్రత్యేకత.

వీరు 1945 నుంచి చిత్రకళా పోటీలలో పాల్గొంటూ తన చిత్రాలను ప్రదర్శనాలకు పంపుచున్నారు. నాటినుండి నేటి వరకు అనేక జాతీయ, అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనాల్లో పాల్గొంటున్నారు. ప్రాంతీయముగాను, అఖిలభారతస్థాయిలోనూ వివిధ కళాసంస్థలు జరిపిన చిత్రకళా ప్రదర్శనాలలోనూ కూడా పాల్గొని అనేక ప్రశంసాపత్రాలను స్వర్ణ, రజత పతకాలను పొందారు.

శ్రీ వేలూరి చిత్రాలు స్విట్జర్‌లాండ్, మనీలా వంటి పరదేశాల సంగ్రహాలయాల్లో కూడఉన్నాయి



"నాట్య కౌశల్యం"

వీరికళా ప్రతిభకు మెచ్చి పలు చిత్రకళాసంస్థలు సన్మానించాయి. 1974లో మచిలీపట్నంకు చెందిన చిత్ర కదాసంపథ్, విజయవాడకు చెందిన ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ వారు కూడ ఘనంగా సన్మానించారు.

(ప్రక్కపేజీ చూడండి)

దేవతల ఉత్సవాలు

ధర్మపథం

మన దేశంలో ఆ యా దేవతలకు ఎన్నో ఆలయాలు న్నవి. వాటిలో ప్రతి సంవత్సరం ఆ యా దేవుళ్ల జయంతులూ, కల్యాణోత్సవాలూ జరుగుతూ ఉంటాయి. కల్యాణోత్సవానికి అంగంగా చాలాచోట్ల రథోత్సవం జరగడమున్నూ ఉన్నది.

ఈ కాలపు విమర్శకులకు 'దేవుడయితే మాత్రం-ప్రతిసంవత్సరం కల్యాణమా?' అనే శంక కలగవచ్చును. ఆ ఉత్సవాలు మనకోసం కాని, దేవుడికోసం కానే కాదు. ఆయన ఉత్సవాలను కోరలేదు. అనాదినుంచీ వస్తూఉన్న ఆచారాలనూ, సంప్రదాయాలను మనకు తెలపడానికే అవి ఉద్దేశించబడినవని గ్రహించాలి.

దేవాలయాల్లో ఉండే విగ్రహాలను స్పృశించడానికి అందరికీ అధికారం లేదు. పూజారులకే ఆ అధికారం ఉన్నది. వారు స్నానాదులను ముగించుకుని ఆ యా ఆగమాల ప్రకారం పూజాది కార్యాలను నెరవేర్చవలసి ఉన్నది. కొందరికి దేవాలయంలో ప్రవేశించడానికే అవకాశం ఉండదు. అలాటి సందర్భాలలో జనసామాన్యానికి సంతృప్తి కలిగించడానికి ఉత్సవాలు ఏర్పడి ఉన్నవి. ఉత్సవాలలో వివిధ వాహనాలపయి విగ్రహాలను ఉంచి ఊరేగింపు చేస్తారు. అందువల్ల అందరికీ దేవదర్శనానికి అవకాశం ఉంటుంది. వాహనాలను మోయడంవల్లనూ, స్పృశించడం వల్లను ఛత్రధారణ, చామర కైంకర్యాదుల వల్లనూ భగవంతుని సేవిస్తున్నామనే సంతృప్తి కలుగుతుంది.

ఈ కాలంలో వివాహాదులలో తంతు చాలా మారిపోయింది. ఐదు రోజులు జరగవలసిన కార్యకలాపానికి అయిదుగంటలు కూడా అవసరం లేకపోతున్నది. పాణిగ్రహణానికి సంబంధించిన ప్రధానాంగాలే లుప్తములవుతున్నాయి. ఇప్పుడు చాలమందికి వెనుకటి పద్ధతులు తెలియనే తెలియవు. తంతు పూర్తిగా నడపాలన్న సంకల్పం ఉన్నవారికయినా ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టీ, ఆర్థిక పరిస్థితులను బట్టీ సాధ్యం కాకుండా ఉన్నది. వెనుకటి సాంప్రదాయాలు జనసామాన్యానికి తెలియడానికి దేవతల కల్యాణోత్సవాలు ఎంతగానో ఉపయోగిస్తాయి.

రథోత్సవానికి ఒక ప్రత్యేకత కానవస్తుంది. తిరువీధుల్లో విగ్రహాలున్న వాహనాన్ని మోసే భాగ్యం ఏ కొద్దిమందికోగాని, ఎక్కువమందికి లభించదు. కాని రథాన్ని లాగి, భగవత్సేవ చేసే అవకాశం చాలామందికి ఉన్నది. కోరినవారందరూ ఏ కొంచెంసేపయినా రథ రజ్జువును లాగినా, పట్టుకొన్నా కొంత సేవాఫలమూ, తృప్తీ కలుగుతుంది. రథాన్ని లాగేటప్పుడు జాతి, మత భేదాలు పాటించబడవు. ధనికులు, దరిద్రులు అనే భేదం అంతకన్నా ఉండదు. అంతస్తులూ, అంతర్యాలు మరచి, ఆబాల గోపాలం అత్యుత్సాహంతో ఈ రథోత్సవంలో పాల్గొంటారు. దేవుని సన్నిధిలో అందరూ సమానమే అన్నదానికి ఇది ప్రబలతార్కాణం. రథం లాగుతూ ఎవరిని తాకినా తప్పులేదనీ, లాగిన తర్వాత స్నానం చెయ్యరాదనీ సంప్రదాయజ్ఞుల అభిప్రాయం.

ఈ విధంగా దేవతల ఉత్సవాలన్నీ జనసామాన్యపు మేలుకొరకే అని గ్రహించాలి.

—బులుసు వేంకట రమణయ్య


ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భమున ఏర్పాటైన లలితకళా ప్రదర్శనలో వీరు తైలవర్ణాలతో చిత్రించిన "క్షేత్రయ్య" చూపరులను విశేషంగా ఆకర్షించింది.

గత 25 సంవత్సరముల నుండి వీరు అనేకవ్యక్తిగత చిత్రకళా ప్రదర్శనలను ఢిల్లీ, భోపాల్, పచ

ప్రముఖ ప్రవాసాంధ్ర చిత్రకారుడు

మర్హిలలో నిర్వహించి కళాభిమానులచేత, కళా విమర్శకులచేత "సహబాష్" అనిపించుకున్నారు.

ప్రస్తుతం వీరు మధ్యప్రదేశ్‌కు చెందిన "పచమర్హి" ఎ. ఇ. సి. ట్రెయినింగ్ కళాశాలలో సూపరింటెండెంటుగా పని చేస్తున్నారు. స్థానికముగ "క్లిదవ్ ఆర్ట్సు సొసైటి" అనే చిత్రకళా సంస్థను 1965లో స్థాపించి ప్రతి సంవత్సరం చిత్రకళా పోటీలు, ప్రదర్శనలు అఖిలభారతస్థాయిలో నిర్వహిస్తూ చిత్రకళాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు.



SAA/AM/1905 TEL

హైదరాబాద్ నోట్ బుక్

(7 వ పేజీ తరువాయి)

గ్రహించుకోండి" అన్నారు సభ మరొక విశేషం. సన్మాన్యురాలయిన శ్రీమతి లక్ష్మీ రఘురాం హాజరు కాకపోవడం డాక్టర్ నాయని కృష్ణకుమారి 20 వ శతాబ్దిలో స్త్రీల కవిత పైన, కందుకూరి వీరేశలింగం పైన శ్రీమతి అద్దేపల్లి వివేకానందాదేవి, చలం పైన శ్రీమతి ఆనందారామం ప్రసంగించారు కుమారి వాసిరెడ్డి సీతాదేవి కృతజ్ఞతతో తొలినాటి సమావేశం సమాప్తమైంది

రెండవనాడు 18 వ తేదీ న సభ సుదీర్ఘ కార్యక్రమంతో చమత్కృతులతో సాగింది ప్రబంధ శైలిలో డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రశంసలు చేయగా, విద్వాన్ విశ్వం, డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు డాక్టర్ నిడదవోలు వెంకటరావు అకాడెమీ విశిష్ట సభ్యులుగా గౌరవించబడినారు ఉత్తమ సంస్కృతవిద్వాంసులు గా దర్శనాచార్య,తర్క వేదాంతాచార్య శ్రీ మద్దులపల్లి మాణిక్యశాస్త్రి సన్మానితులయ్యారు ఆధునికాంధ్ర వాఙ్మయ బహుమతులు సాహిత్య విమర్శలో శ్రీ ఆర్ ఎస్ సుదర్శనం, కవితలో శ్రీఎస్ టి జ్ఞానానందకవి, నాటకంలో శ్రీ గొల్లపూడి మారుతిరావు, కథానికలో శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ (రాలేదు) బహుమతులు పొందారు ఈ బహుమతులను మాజీ గవర్నర్ శ్రీ పోబులరెడ్డి అందజేస్తూ సాంఘిక దురాచారాలు నిర్మూలించడంలో రచయితలు ప్రధాన పాత్ర వహించాలన్నారు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి తండ్రిగారు శ్రీ పట్టాభిరామరెడ్డి, మామగారు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి గార్ల సంస్మరణ సన్మానాలను అకాడెమీ మొదటిసారిగా ప్రారంభించింది వీటిని డాక్టర్ రాయప్రోలు సుబ్బారావు, డాక్టర్ నిడదవోలు వెంకటరావుగార్లు ఆ సన్మానాలు పొందారు అకాడెమీ ప్రచురించిన 10 పుస్తకాలు ఆవిష్కరించబడినవి

మూడవనాడు 19 వ తేదీన సంఘ సేవకు సాహిత్యానికి జీవితం అంకితం చేసిన మాడపాటి హనుమంతరావు గారి సంస్మరణ జరిగింది. శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి హనుమంతరావు గారి జీవితాన్ని గురించి డాక్టర్ జి వి. సుబ్రహ్మణ్యం హనుమంతరావు గారి భాషా, దేశ సేవలను గురించి ప్రసంగించారు. అకాడెమీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ బోయి భీమన్న కృతజ్ఞతతో మున్నాళ్ళ పండగ సమాప్తమయింది మూడు నాళ్ళూ హాజరయిన ఒక శ్రోత నాతో "పాపం! విశిష్ట సభ్యులు" అని విచారం ప్రకటించాడు "ఎందుకండీ పాపం!" అనడిగాను "ఏముంది? పూర్వం విశిష్ట సభ్యులకు ఒకబంగారు పతాకం, వంద రూపాయల శాలువ వెయి న్నూటపదహార్లు ఇచ్చారు. ఈ సారి అర్ధ వెయ్యిన్నూటపదార్లు ఒక కిడ్డీ బ్యాంకు వంటి చందన పేటిక దీనినే కర్మసిద్ధాంతులు ప్రాప్తం అంటారు" అన్నారు.

ఉపశ్రుతి :

"ఏమిటండీ! ప్రతివాళ్ళూ రచయితలు, కళాకారులు సంఘాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని ప్రబోధాలు చేస్తారు. వాళ్ళకేమిటి అధికారం ఉంది?" అన్నాడు నాతో మూన్నాళ్ళూ శ్రద్ధగా అకాడమీ సభలకు హాజరైన ఒక సాహిత్యాభిమాని. "స్వామీ రచయితలతోనే అంత జరిగేట్లయితే వేదకాలం నుండి సత్యం వద ధర్మం చర అని అంటూనే ఉన్నారు గదా సత్యవధతప్ప మరేమన్నా జరిగిందా? చెప్పండి తత్వవేత్త సంఘాన్ని మలచగలవాడేగాని, రచయిత కాదు రచయితది పక్కవాద్యమే. ప్రధానవాద్యంకాదు" అన్నాడు పక్కనే మా మాటలు వింటున్న ఒక రాజకీయ ఛోటా నాయకుడు

—తిరుమల రామచంద్ర

పనివేళల్లో బాతాఖానీ
మనకీ దేశానికీ నష్టం

పత్రికా డైరీ

స్వయంవరాలు

నాసిక్‌లో బట్టలు నేయడం, బట్టలకు రంగులు వేయడం చేసే కులాలకు చెందిన కొందరు యువతీ యువకులు తమ పెళ్ళిళ్ళు కొత్త రకంగా నిర్ణయం చేసుకోదలిస్తే వారి తలిదండ్రులు కూడా అందుకు సమ్మతించారట ఏతావాతా రెండొందల మంది యువతీ యువకులు నిర్ణీత స్థలంలో సరదాగా సమావేశమయ్యారట వారి వారి తలిదండ్రులు కూడా సరదా ఉన్నవారొచ్చారట ఈ సమావేశంలో యువతీ యువకులు ఒకరినొకరు, చూసుకుని తమ జీవిత భాగులను ఎంచుకున్నారట ఈ రకం కొత్త పెళ్ళిచూపులలో అక్కడికక్కడ మూడు సంబంధాలు స్థిరపడ్డాయట వాటెబవ్ ట్రెస్ట్!

రోగిని చెరిచిన డాక్టర్లు

ఒరిస్సాలో ఒక ఆమె రక్త పరీక్షకు ఓ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళిందట ఆ ఆసుపత్రి చెందిన ఒక డాక్టరు ఆమెను ఓ గదిలోనికి తీసుకువెళ్ళాడట అక్కడ ఆయన, మరో డాక్టరు, ఓ విద్యార్థి ఈ ముగ్గురూ కలిసి ఆమె శీలాన్ని హరించుకుని తృప్తిపడ్డారట ఆ తరువాత జైల్లో పడ్డారుట!! దురాత్ములు !

ఎలుకల నివారణకు పాతికవేలు

గుల్బర్గా, బిదారు జిల్లాలలోని ఎలుకల బాధకు కర్ణాటక ప్రభుత్వం తట్టుకోలేక ఒక్కో ఎలుకను చంపినవారికి పది పైసలు బహుమానం ప్రకటించిందట. పోయిన ఏడు ఆ రెండు జిల్లాల లోని ప్రజలూ అధికోత్సాహంతో ఎలుక కనుపించడమే తరువాయి ఎగిరి గంతేసి దాని అంతు చూసేదాకా కూడా పడి పడి, ఆ ప్రకారంగా రెండున్నర లక్షల ఎలుకలను చంపి, ప్రభుత్వం వద్ద నుంచి పాతికవేలు పొందారట. మరి మనకో!!

ఎరువులుగా చెత్తా చెదారాలు!?

నగరాలలో పోగయ్యే చెత్తాచెదారాలను ఎరువులుగా ఉపయోగించడానికి వీలయ్యేలా తయారు చేయాలని, యీ చెత్తను సద్వినియోగం చేయాలని ఢిల్లీలో శివరామన్ కమిటీ అనే ఓ కమిటీ కేంద్ర మంత్రి రఘురామయ్య గారికి తెలియజేసిందట అనగా ఏమి?!

భర్త దుర్వ్యసనాలకు భార్యాపిల్లల బలి

నంద్యాలకు చెందిన కొత్తపల్లి గ్రామంలో పశుపతిరెడ్డి అనే ఆయన చెడ్డ వ్యసనాలకు, సురలవాట్లకు ఆయన భార్య సుబ్బలక్ష్మిదేవి తాళలేక, ఎండ్రినును తెచ్చి తన కూతురు రత్నాం జలికి, కొడుకు చంద్రశేఖరుకు యిచ్చి తాను వాడా త్రాగిందట నంద్యాలకు చెందిన డాక్టరు తిరుమలరావుగారి ఆసుపత్రికి ఆ ముగ్గుర్నీ తీసుకువెళ్లినా, చికిత్స జరిగేలోపుగానే చనిపోయారట

కలరా చావుల్లో అగ్రస్థానం !

కలరా చావులలో దేశం మొత్తం మీద పోయినేడు ఆంధ్రప్రదేశ్‌దే మొదటి స్థానమట మొత్తం దేశంలో కలరావల్ల చనిపోయిన 2194 మందిలో 928 మంది ఆంధ్రప్రదేశ్ కోనేనట పోయిన ఏడు కలరా ఇరవైయొక్క వేలమందికి సోకిందిట.

భార్యను చంపిన భర్త

పోయిన మేనెలలో ఢిల్లీలోని వో హోటలు యజమాని వోంప్రకాష్ అనే ఆయన తన భార్య ప్రేమ్‌జిత్‌కేర్ అనే ఆవిడతో బొంబాయిలోని వో మాంచి హోటలులో బస చేసినట్టే చేసి, ఆమెను రివాల్వరుతో కాల్చి చంపి పారిపోయాడట ఈయన కోసం పోలీసులు గాలించి, గాలించి చివరికి 8వ తేదీన బొంబాయి పెడ్డర్ ప్రాంతంలో ఆయన్నే గాక, ఆయన తమ్ముడు రాజప్రకాష్‌ను కూడా పట్టుకున్నారట మధ్యన తమ్ముణ్ణెందుకు!! షేరుంటేటుందేమో!! మేబీ!

భోజనం చేస్తున్నవారిని మట్టుపెట్టిన బస్సు

కళ్లికోటలో వో ప్రయాణీకుల బస్సు బ్రేకులు పాడయిన సందర్భంగా స్వాధీనం తప్పి, ఆకలివేసినదానిలా వో భోజన హోటల్లోకి దూసుకపోయి, భోంచేస్తున్న వో ఎనమండుగుర్ని స్వాహా చేసి, తృప్తిపడిందట ఈ సందర్భంగా 36 మందికి గాయాలు తగిలాయుటకూడా!

క్యూరేరిచ్చి ప్రాణాల్తీసిన డాక్టర్ !

న్యూజెర్సీ ఆసుపత్రికి చెందిన ఒక డాక్టరుగారు తన రోగులకు చికిత్సలో క్యూరేర్ అనే భయంకరమైన మందు వాడటం వల్ల చాలా మంది చనిపోయారన్న అనుమానం మీద పోలీసులు సమాధి చేయబడిన మూడు శవాలను పరీక్షార్థం బయటికి తీశారట క్యూరేర్ అనేది చాలా భయంకరమైన, ప్రమాదమైన మందుట కొన్ని ఆపరేషనులు తరువాత అనివార్య సందర్భాలలో ఈ మందును తగు మోతాదులో కండరాలు సడలడానికి ఇస్తారట మోతాదు మించితే ఇంతే సంగతులట ఇటువంటి మందును ఆ డాక్టరు గారు 24సీసాలు కొన్నాడట 1965 డిశంబరు నుంచి 1966 సెప్టెంబరు కాలంలో ఆరుసార్లు వాడేడట ఈ మందుతో కనీసం పది మందినయినా ఆయన చంపేసి ఉంటాడని పోలీసులు అనుమానంతో ఈ పరిశోధన చేస్తున్నారట ఆ డాక్టరుమాత్రం తాను క్యూరేర్‌ను కుక్కలమీద ప్రయోగిస్తున్నానన్నారట వాట్సర్!!

లిఫ్టు ప్రమాదంలో సంగీత దర్శకుని మరణం

హిందీ సినిమాల సంగీత దర్శకుడు వసంత దేశాయ్ స్టూడియోలో వో పాటను కూర్చి, పనయ్యా ఇంటికి వచ్చి, మూడో అంతస్థులో ఉన్న తన నివాసానికి వెళ్ళడానికి లిఫ్టులో కాలు పెట్టగానే అది రివ్వున పైకి లేచిందట. దాంతో ఆయన ఆలిఫ్టు సందులో పడి, నలిగి, చనిపోయాడట ●

అవీ — ఇవీ — అన్నీ

నా దేశం

ఒకీయ పారపత్రిక 'న దేశం' కళావాచస్పతి శ్రీ జగ్గయ్య 50వ జన్మదిన సంచిక (జనవరి 76) మా కార్యాలయం చేరింది 16 పేజీలు గల ఈ ప్రత్యేక సంచిక వెల ఒక రూపాయి వివరాలకు: నాదేశం, 5/14, బ్రాడీపేట, గుంటూరు—2


ఇహం పరం

శ్రీ మురయా రచించిన ఇహంపరం, వారసుడు,

స్వాధీనమృత్యువు, భయస్తుడు, ఉపాయం, గాలిగోపురం, అతనికంటె ఘనుడు, కలిసివచ్చిన—నాకారు, దాగిన సత్యం, సాధన, ఆత్మార్పణం, రసభంగం, ప్రయివేటు మాస్టారు, నమ్మకస్తుడు, తనదాకావస్తే, మమత, దగాలోదర్జా అన్న 17కథలు ఈ పుస్తకంలో ఉన్నాయి ఈ కథలు యింతకు పూర్వం ప్రముఖ పత్రికలలో ప్రచురణ అయి పాఠకుల ప్రసంశల నందుకున్నవే కొన్ని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారమైనవి 272 పేజీలుగల ఈకథల సంపుటి వెల పన్నెండున్నర రూపాయలు, ప్రతులకు దేశిబుక్‌హవుస్, నారాయణగూడ, హైదరాబాద్

కాంతి రేఖలు

'యువభారతి' (గుంటూరు)లోని రచనల సంపుటి. సంకలనకర్త శ్రీ మన్నవగిరిధరరావు అయిక మత్యమే జీవన సూత్రం స్వరాజ్యం గురించిన అవగాహన, పనిలోని మాధుర్యం, ఎందరో మహనీయులు చిన్నకథలు పెద్దగుణపాటం, మాటామంతీ, దేశం యొక్క ప్రాతిపదిక, అన్న శీర్షికల క్రింద ఉన్న అన్ని రచనలూ జ్ఞానదాయకంగా, వివేకాన్ని పెంపొందించేవిగా ఉండి నిజంగా పాఠకునికి ఒక్కొక్క రచనా ఒక్కొక్క కాంతిరేఖగా అనిపిస్తాయి 128 పేజీలు గల పుస్తకం వెల నాలుగురూపాయలు, ప్రతులకు యువభారతి ఎడ్యుకేషన్ సొసైటీ (రిజిస్టర్డు), శ్రీకృష్ణనగర్, గుంటూరు—522004



వనిత — వరిటకాలు

తెలుగుదేశంలోని అన్ని ప్రాంతాల వారి అభిరుచులకు అనుగుణంగా, ఆహారపుటలవాట్లకి సరిపోయేలా మాంసాహార, శాకాహార వంటకాలు, ఫలహారాలు, పచ్చళ్ళు, పానీయాలు తయారు చేసే విధానం ఈ పుస్తకంలో రచ

యిత్రి శ్రీమతి జి నిర్మలా కుమారస్వామి రెడ్డి, అందరికీ అర్థమయ్యే రీతిలో పొందు పరిచారు 186 పేజీలు గల ఈ పుస్తకం వెల 10 రూపాయలు ప్రతులకు నవజీవన్ బుక్ లింక్స్, ఏలూరురోడ్డు, విజయవాడ–2కి వ్రాయాలి


దేవుని పుట్టుపూర్వోత్తరాలు

వ్యాససంపుటి రచన కీ శే గోరా ఈ పుస్తకంలో గోరాగారు రచించిన దైవభావము - దాని ఉపయోగాలు, దైవభావం — ఒక ఊహ, దైవం బుజువులు—వాటి లోపాలు, దైవనమ్మిక — నీతి నిర్మాణం, ఆస్తిక నాస్తికత్వాలు, నాస్తికత్వం — [illegible] వ్యాసాలు ఉన్నాయి. చివర కొన్ని ప్రశ్నలు, వాటికి గోరా గారు యిచ్చిన సమాధానాలుకూడా ఈపుస్తకంలో పొందుపరచారు 30 పేజీలు, వెల ఒక రూపాయి

ప్రతులకు నాస్తిక కేంద్రం, పటమట విజయవాడ 520 006.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

పళ్లకు శాశ్వతమైన ఆధారాన్నివ్వండి.



89% బడిపిల్లలకు చిగుళ్ళ బాధవున్నట్లు తెలుస్తున్నది:
బొంబాయి, కలకత్తా నగరాలలో బడిపిల్లలను వేర్వేరుగా పరీక్షించడం మూలంగా, వారిలో 89% పిల్లలకు చిగుళ్ళ బాధవున్నట్లు తెలిసింది. బొంబాయిలో డా. జె. ఎ. గ్రీన్ 811 మంది బడిపిల్లలను పరీక్షించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా తెలుస్తోంది. ఇదే విధంగా కలకత్తాలో 1424 మంది పిల్లలను పరీక్షించారు.

పిల్లవానికి, పళ్లు బ్రష్ చేసుకొనేటందుకూ, చిగుళ్లు మాలిష్ చేసుకొనేటందుకూ, ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి

పళ్లు మరియు చిగుళ్ల సంరక్షణకోసం ఫోర్‌హాన్స్ ప్రత్యేకంగా తయారుచేసారు.

మీ పిల్లవాని పాలపళ్ళు ఊడిపోవడానికి ముందుగానే, అతని పళ్ళ, చిగుళ్ళ సంరక్షణకోసం, ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు ఉపయోగించడం నేర్పండి. ప్రతిరాత్రి, ప్రతి ఉదయం ఫోర్‌హాన్స్‌తో పళ్లను సంరక్షించుకోవడం మూలంగా, అతనికి ఆరోగ్యకరమైన పళ్లు, దిట్టమైన చిగుళ్ళ పునాదులపై లేస్తాయి.


గుర్తుంచికదూ, ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టులోగల ఒక ప్రత్యేకమైన "ఎస్ట్రింజెంట్" పదార్థము చిగుళ్ళకు లాభదాయకమని. పిల్లవానిని క్రమబద్ధంగా దంతవైద్యుని దగ్గరకు తీసుకెళ్లండి.
ఫోర్‌హాన్స్ కుటుంబమంతటికీ మంచిది.

ఉచితం! "పళ్లు మరియు చిగుళ్ళ సంరక్షణ" అనే పేరుగల పుస్తకం. దయవుంచి పోస్టు ఖర్చులకోసం 25 పైసల స్టాంపుతో ఈ క్రింది చిరునామాకు వ్రాయండి.
ఫోర్‌హాన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో
డిపార్టుమెంట్ P-100 పోస్టు బ్యాగ్
నెం. 1146, బొంబాయి 400 020
ఏ భాషలో కావాలో వ్రాయండి.



ఫోర్‌హాన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

155F-203 TL


పల్లవీ ఇంటర్నేషనల్
ఇద్దరూ ఇద్దరే
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాతలు: ఎస్. వెంకటరత్నం, కె. ముఖర్జి
లక్ష్మీ ఫిలింస్
alpana
LAKSHMI PUBS